
2 లో..

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 19, ఆగస్టు 2026 16 పేజీలు

బస్ భద్రమేనా!?

హడలెత్తిస్తున్న ఈవీ బస్ ప్రమాదాలు


2 లో..

హడలెత్తిస్తున్న ఈవీ బస్ ప్రమాదాలు

జూన్ 21న కరీంనగర్ రెండవ డిపోకు చెందిన ఒక సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ జేబీఎం బస్ సుమారు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ సమీపంలోకి రాగానే బస్ బ్యాటరీ కంపార్ట్‌మెంట్ నుండి పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించి, వెంటనే అప్రమత్తమై, బస్ ను పక్కకు ఆపి, అత్యవసర ద్వారాల ద్వారా ప్రయాణికులందరినీ కిందకు దించేశాడు. ప్రయాణికులు దిగిన కొద్ది నిమిషాల్లోనే బస్సు పూర్తిగా మంటల్లో కాలి బూడిదైంది.

జూలై 1న కరీంనగర్ రెండవ డిపో లోనే మరో సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ జేబీఎం బస్ లో మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున బస్సును డిపో వెలుపలికి తీస్తున్న సమయంలో బ్యాటరీలో సాంకేతిక లోపం కారణంగా మంటలు అంటుకున్నాయి. ఆ సమయంలో బస్ లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సురక్షిత ప్రయాణంపై అనుమానాలు

నిర్వహణ లోపాలుంటే తప్పని ముప్పు

పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రమాదాలు

భద్రతే ప్రయాణికుల మొదటి ప్రాధాన్యత



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: టిజిఆర్టిసి పర్యావరణహిత రవాణా వైపు అడుగులు వేస్తున్న క్రమంలో ఎలక్ట్రిక్ బస్ లు ప్రజా రవాణాలో కీలకంగా మారుతున్నాయి. డీజిల్ బస్ లతో పోలిస్తే ఇంధన వ్యయం తగ్గడం, కాలుష్య కారకాలు లేకపోవడం వంటి ప్రయోజనాలతో ఎలక్ట్రిక్ బస్ ల సంఖ్య పెరుగుతోంది. శుక్రవారం కరీంనగర్ రెండవ డిపోలో ఎలక్ట్రిక్ బస్ లో మంటలు చెలరేగిన ఘటన ప్రయాణికుల భద్రతపై చర్చకు తెరలేపింది.




2 లో..

జీతం పెరిగినా.. పసిడి దూరం!

సింగరేణి కార్మికుడి చేతికి వచ్చే ఆదాయానికి బంగారం ధరకు భారీ వ్యత్యాసం

గతేడాది రూ.1.95 లక్షల లాభాల వాటా.. ఈసారి ప్రకటన కోసం ఎదురుచూపులు

పండుగ కొనుగోళ్లలో బరువు తగ్గిస్తున్న కార్మిక కుటుంబాలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

సింగరేణి కార్మికుడికి పండుగ అంటే ఒకప్పుడు కొత్త బట్టలు, ఇంటి అవసరాలతో పాటు బంగారం కొనుగోలు కూడా ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జీతాలు, లాభాల వాటా ద్వారా చేతికి వచ్చే ఆదాయం ఉన్నప్పటికీ.. బంగారం ధర మాత్రం

ఒంటరి మహిళా రైతుల కోసం ప్రత్యేక ఆయిల్‌పామ్ సాగు రాయితీ పథకం


2 లో..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఒంటరి మహిళా రైతుల కోసం ప్రత్యేక ఆయిల్‌పామ్ సాగు రాయితీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలో ఒంటరి మహిళా రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించి, వారి జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలు, అంతర పంటలు, నీటి బిందు సేద్య పరికరాలపై నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 16,800 రూపాయల రాయితీ అందజేయడమే కాకుండా, అదనంగా రైతు వాటాగా చెల్లించాల్సిన మొత్తాన్ని లేదా అదనపు ఖర్చును జిల్లా యంత్రాంగం ప్రత్యేక సహాయం కింద భరిస్తుందని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన లేదా ఇతర కారణాలతో ఒంటరిగా జీవిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన, 1 ఎకరం నుండి 5 ఎకరాల భూమి కలిగిన మహిళా రైతులు

బస్ భద్రమేనా!?

మొదటి పేజీ తరువాయి..

డిపో సిబ్బంది వెంటనే స్పందించి మిగతా బస్ లను సురక్షిత ప్రాంతానికి తరలించారు. శుక్రవారం కరీంనగర్ రెండవ డిపోలో ఇంకో సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ జేబీఎం బస్ ను డిపో నుండి వెలుపలికి తీస్తున్న సమయంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బస్ లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డిపో సిబ్బంది వెంటనే స్పందించి మంటలను ఆర్పివేయించారు.

సురక్షిత ప్రయాణంపై అనుమానాలు

"ఆర్టీసీ బస్ లలో ప్రయాణం సురక్షితం, సుఖవంతం" అనే స్లోగన్ బస్టాండ్ లు, బస్‌ల లోపల కనిపిస్తుంది. కానీ ఎలక్ట్రిక్ బస్ లలో ప్రయాణం సురక్షితమేనా అనే సందేహాలు ప్రయాణికులలో కలుగుతున్నాయి. ఎలక్ట్రిక్ బస్ లలో ప్రయాణించడం సహజంగానే ప్రమాదకరమని చెప్పడానికి ఆధారం లేదు. ఇతర వాహనాల మాదిరిగానే వీటిలోనూ భద్రత అనేది వాహనం రూపకల్పన, బ్యాటరీ నాణ్యత, ఛార్జింగ్ విధానం, నిర్వహణ, సాంకేతిక తనిఖీలు, సిబ్బంది శిక్షణ, అత్యవసర స్పందనపై ఆధారపడి ఉంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో అత్యంత కీలకమైన భాగం బ్యాటరీ. భారతదేశంలో బ్యాటరీతో నడిచే వాహనాల నిర్మాణం, ఫంక్షనల్ సేఫ్టీకి తిఖీ038 వంటి ప్రమాణాలు ఉన్నాయి. వీటిలో బ్యాటరీ రక్షణ, గ్యాస్ పేరుకుపోకుండా వెంటిలేషన్, ఫ్యూజులు, సర్క్యూట్ బ్రేకర్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

నిర్వహణ లోపాలుంటే తప్పని ముప్పు

ఎలక్ట్రిక్ బస్సును కొనుగోలు చేయడం కంటే దాని నిరంతర నిర్వహణ మరింత ముఖ్యమైన అంశం. బ్యాటరీ ప్యాక్, కూలింగ్ వ్యవస్థ, హై వోల్టేజ్ కేబుల్స్, కనెక్టర్ లు, ఛార్జింగ్ వ్యవస్థ, బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ ల తదితరాలను నిర్ణీత వ్యవధుల్లో తనిఖీ చేయాలి. 2026 జూలైలో వరుస అగ్నిప్రమాదాల నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ 500 జేబీఎం ఎలక్ట్రిక్ బస్ ల సేవలను తాత్కాలికంగా నిలిపివేసి, భద్రతా తనిఖీల అనంతరం దశలవారీగా తిరిగి సేవల్లోకి తీసుకొచ్చింది. మొదటి దశలో 150 బస్సులకు సాంకేతిక తనిఖీల అనంతరం ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇచ్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం హైవోల్టేజ్ బ్యాటరీ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపాల వల్లే ఈ మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల భద్రతా ప్రమాణాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు, బస్సు తయారీ సంస్థ ఐన జేబీఎం ప్రతినిధులు ప్రత్యేక సాంకేతిక తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు.

భద్రతే ప్రయాణికుల మొదటి ప్రాధాన్యత

ప్రయాణికులు కోరుకునేది కేవలం వేగవంతమైన సర్వీసు కాదు, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడం. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల కలిగే పర్యావరణ, ఆర్థిక ప్రయోజనాలను పక్కన పెట్టాల్సిన అవసరం లేదు. అలాగని జరగబోయే ప్రమాదం పట్ల పట్ల అజాగ్రత్తగా ఉండకూడదు. ఆర్టీసీ అధికారులు బస్ ఎందుకు ఆగింది? బ్యాటరీలో ఏదైనా లోపమా? ఛార్జింగ్ వ్యవస్థలో సమస్యా? సాఫ్ట్‌వేర్ హెచ్చరిక వచ్చిందా? నిర్వహణలో లోపమా? తయారీ లోపమా? అనే అంశాలను సాంకేతికంగా పరిశీలించి కారణాలను ప్రజలకు అందుబాటులో ఉంచితే ప్రయాణికుల్లో అనవసర భయాలు కూడా తగ్గుతాయి, వాస్తవ సమస్యలపై అవగాహన కూడా పెరుగుతుంది

బస్‌ల తనిఖీలపై పారదర్శకత అవసరం

ఎలక్ట్రిక్ బస్ లను ఆర్టీసీ అధికారులు నిరంతరం తనిఖీ చేయాలి. బస్ కొత్తదా? ఎలక్ట్రిక్‌దా? డీజిల్‌దా? అన్నదాని కంటే బస్ సాంకేతికంగా ఫిట్‌గా ఉందా బ్యాటరీ సురక్షితంగా ఉందా? డ్రైవర్‌కు అత్యవసర శిక్షణ ఉందా? ఎమర్జెన్సీ ఎగ్జిట్ పనిచేస్తుందా? ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉన్నాయా మధ్యలో బస్సు ఆగితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు సరిచూసుకోవాలి. ఎలక్ట్రిక్ బస్ లు నడిపే డ్రైవర్లకు సాధారణ డ్రైవింగ్ శిక్షణతో పాటు బ్యాటరీ హెచ్చరికలు, పొగ, వాసన గుర్తింపు, హైవోల్టేజ్ వ్యవస్థలపై ప్రాథమిక అవగాహన, అత్యవసర తరలింపు విధానం, ఫైర్ ఎమర్జెన్సీ ప్రోటోకాల్‌పై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. తద్వారా ప్రయాణికులకు ఆర్టీసీ పై మరింత నమ్మకం పెరుగుతుంది.

జీతం పెరిగినా.. పసిడి దూరం!

మొదటి పేజీ తరువాయి..

అందనంత వేగంగా పెరిగింది. దీంతో దసరా, దీపావళి పండుగల వేళ సింగరేణి కార్మిక కుటుంబాల బంగారం కొనుగోలు శక్తిపై ధరల పెరుగుదల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

సెప్టెంబరు 18న హైదరాబాద్ మార్కెట్ సూచిక ప్రకారం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.1,41,550, 24 క్యారెట్ల బంగారం రూ.1,54,420గా ఉంది. ఈ ధరలకు జీఎస్టీ, తయారీ చార్జీలు తదితరాలు అదనంగా ఉండటంతో ఆభరణం కొనుగోలు చేసే సమయంలో తుది వ్యయం మరింత పెరుగుతుంది.

రూ.1.95 లక్షల బోనస్...

2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి లాభాల్లో 34 శాతం వాటాను కార్మికులకు ప్రకటించారు. సాధారణ ఉద్యోగికి రూ.1,95,610 వరకు లాభాల వాటా అందింది. సంస్థ సుమారు రూ.819 కోట్లను కార్మికులు, ఉద్యోగులకు పంపిణీ చేసింది. కాంట్రాక్టు కార్మికులకు కూడా ప్రత్యేకంగా రూ.5,500 చొప్పున చెల్లించారు.

ఈ మొత్తంతో గత దసరా సమయంలో సింగరేణి కార్మిక కుటుంబాల్లో కొనుగోలు సామర్థం కొంత పెరిగింది. అయితే అప్పటి బంగారం ధరతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది.

ఒక బోనస్.. ఒక తులం?....

గతేడాది లాభాల వాటాగా వచ్చిన రూ.1.95 లక్షలతో బంగారం కొనుగోలు చేస్తే గణనీయమైన పరిమాణం సాధ్యమయ్యేది. ఇప్పుడు అదే మొత్తంతో 22 క్యారెట్ల బంగారం సుమారు 13.8 గ్రాముల ముడి విలువ మాత్రమే వస్తుంది. దీనికి తయారీ చార్జీలు, జీఎస్టీ కలిస్తే ఆభరణంగా లభించే బరువు మరింత తగ్గుతుంది.

అంటే బోనస్ మొత్తం పెరిగినా.. బంగారం ధర దానికి మించి పెరిగితే కార్మికుడి కొనుగోలు శక్తి పెరగకపోగా తగ్గినట్లవుతోంది.

ఈసారి బోనస్ ఎం?

2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి నికర లాభాలు, కార్మికుల లాభాల వాటా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. సెప్టెంబరు ప్రారంభంలోనే ఈ ప్రకటనపై కార్మికుల్లో ఎదురుచూపులు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. కార్మిక సంఘాలు 40 శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఇది కార్మిక సంఘాల డిమాండ్ మాత్రమే; సంస్థ తుది నిర్ణయంగా భావించరాదు.

వేతన ఒప్పందం కూడా కీలకమే....

మరోవైపు 12వ వేతన ఒప్పందం అంశం కూడా కార్మిక కుటుంబాల ఆర్థిక లెక్కల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. 2026 జూలై 1 నుంచి అమల్లోకి రావాల్సిన వేతన ఒప్పందంపై జాప్యం జరుగుతోందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. వేతన సవరణ, లాభాల వాటా, రోజువారీ ఖర్చులు, విద్య-వైద్య ఖర్చులు.. వీటన్నింటి మధ్య పండుగ కొనుగోళ్లకు కేటాయించే మొత్తం మారుతోంది. బంగారం ధర పెరగడం ఈ లెక్కలను మరింత క్లిష్టం చేస్తోంది.

తక్కువ బరువు.. ఎక్కువ లెక్కలు....

గోదావరిఖని-సింగరేణి ప్రాంతంలోని కార్మిక కుటుంబాల్లో పండుగ కొనుగోళ్ల సమయంలో ఇప్పుడు బడ్జెట్ ముందుగానే ఖరారు చేసుకునే పరిస్థితి కనిపిస్తోంది. గతంలో తులం, అరతులం వంటి లక్ష్యాలతో నగలు కొనుగోలు చేస్తే.. ఇప్పుడు గ్రాముల లెక్కన కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఉంగరాలు, చెవి దిద్దులు, చిన్న గొలుసులు వంటి తక్కువ బరువు ఆభరణాలకు ప్రాధాన్యం పెరుగుతోంది.

ధర తగ్గినా.. భారం తగ్గదా?

సెప్టెంబరులో బంగారం ధరల్లో రోజువారీ హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. సెప్టెంబరు 17న 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.1,40,100గా ఉండగా.. 18న రూ.1,41,550కు చేరింది. అంటే ఒక్కరోజులోనే మళ్లీ పెరుగుదల నమోదైంది.

అందువల్ల పసిడి ధరలో ఒకటి రెండు రోజుల తగ్గుదల కనిపించిందని చెప్పి పండుగ సీజన్‌లో ధరలు గణనీయంగా తగ్గుతాయని చెప్పలేని పరిస్థితి. సింగరేణి కార్మికుడి చేతికి వచ్చే జీతం-లాభాల వాటా ఎం? దానికి అనుగుణంగా బంగారం ఎంత కొనగలుగుతున్నాడు? అన్నదే ఈసారి పండుగ మార్కెట్‌లో అసలు లెక్కగా మారుతోంది.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత సీపీ స్వయంగా భక్తులకు, పోలీసు సిబ్బందికి అన్నప్రసాదం వడ్డించి సిబ్బందితో కలిసి భోజనం చేస్తూ వారితో ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఐకమత్యం, సమన్వయం, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని కోరారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు సేవాభావంతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని సీపీ పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



చదువు ఆపేశారా.. మళ్లీ మొదలుపెట్టండి!

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు అవకాశం

పదో తరగతి, ఇంటర్‌లో చేరొచ్చు

ఈ నెల 30 వరకు దరఖాస్తులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో చదువును మధ్యలో నిలిపివేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మరో అవకాశం కల్పిస్తోంది. 2026-27 విద్యా సంవత్సరానికి పదో తరగతి (ఎస్ఎస్సీ), ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోదావరిఖని ప్రిన్సిపాల్ ఎం.సంజీవయ్య, సమన్వయకర్త పి.రాజారెడ్డి, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త రామడుగు రవీందర్ తెలిపారు.

వివిధ కారణాలతో విద్యను కొనసాగించలేకపోయిన వారు, చదువును మధ్యలో ఆపేసిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు కూడా ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను కొనసాగించేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్నవారు గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం 70956 78143 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

ఒంటరి మహిళా రైతుల కోసం ప్రత్యేక ఆయిల్‌పామ్ సాగు రాయితీ పథకం

మొదటి పేజీ తరువాయి..



ఈ అదనపు ఆర్థిక సహాయం పొందడానికి అర్హులని స్పష్టం చేశారు. ఆసక్తి గల మహిళా రైతులు తమ గ్రామాలలోని ఉద్యానవన విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, ఆయిల్‌పామ్ క్షేత్ర సిబ్బందిని సంప్రదించాలని, అలాగే స్వయం సహాయక సంఘాల ద్వారా లేదా ఐడీఓసీలోని జిల్లా ఉద్యానవన అధికారి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగా కూరగాయలు వంటి వాటిని సాగు చేయడం ద్వారా తరచుగా ఆదాయం పొందవచ్చని, ఆయిల్‌పామ్ దిగుబడి ప్రారంభమయ్యే నాలుగో సంవత్సరం నుంచి ఎకరానికి సంవత్సరానికి సుమారు 1.50 లక్షల నుండి 2.00 లక్షల రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఒంటరి మహిళా రైతులు తమ భూమిని సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటల సాగు ద్వారా స్థిరమైన ఆదాయాన్ని ఆర్జించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రం అందజేసిన మున్సిపల్ కార్మికులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అయిన శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ ని, ప్రస్తుత కౌన్సిలర్ భర్త, ఇంకో కౌన్సిలర్ ఇద్దరూ కలిసి శానిటేషన్ ఆఫీస్ లోకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి కార్మికులను గాని,అక్కడ ఉన్నటువంటి బండ్లను ఫోటోలు తీయడమో, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ని ఇబ్బంది పెట్టడమో మేము విధులు చేసుకోని రెస్ట్ తీసుకోవాల్సినటువంటి కార్యాలయంలోకి తరచూ రావడం,అక్కడ ఉన్నటువంటి సిబ్బందిపైన దురుసుగా ప్రవర్తించడమో, ఇంకొన్ని కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దీనిపైన పూర్తిగా కమిషనర్ తో సంబంధిత ఉద్యోగి పైన జరిగింది నిజమా,అబద్ధమా అని వీళ్లతోటి మళ్లీ ఒకసారి మాట్లాడి,నిజనిజాలు తెలుసుకొని,ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్తామని ఎందుకంటే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉంటారనీ అన్నారు.ఇట్టి విషయంపైన ఆర్డీఓకి, ఉన్నతాధికారులందరికీ, వారు చేస్తున్నది నిజమా, అబద్ధమా అలా చేస్తే మాత్రం ఖండించడం తప్పకుండా జరుగుతుందనీ తెలిపారు.ఎందుకంటే ఈరోజు మున్సిపల్ ఇంత పరిశుభ్రంగా ఉందంటే కారణం కార్మికులే ఈరోజు ఆ శానిటేషన్ ఆఫీస్ దగ్గరికి ఎవరూ వెళ్లనవసరం లేదు. ఎందుకంటే కార్యాలయము, కమిషనరు, చైర్మన్ అధికార విభాగాలన్నీ కూడా కొత్త మున్సిపల్ ఆఫీస్ లో ఉంటాయి అక్కడ కేవలము ఉదయం వచ్చినటువంటి కార్మికులు సేదతీర్చుకోవడానికి,కనీసం కూర్చోవడానికి,బండ్లు పెట్టుకోవడానికి,వాళ్లు పనిముట్లు పెట్టుకోవడానికి ఉన్నటువంటి ఆ శానిటేషన్ ఆఫీస్ కి అసలు వెళ్లకూడదనీ ఎందుకంటే అది కంప్లీట్ గా కార్మికులకు సంబంధించింది అక్కడికి వెళ్లాలంటే ఇక్కడికి వచ్చి కమిషనర్ తోటి విచారణ చేయాలి, ఏమన్నా ఇన్స్పెక్షన్ చేయాలంటే ముందుగా కమిషనర్ కి ఇన్ఫార్మ్ చేస్తే ఎవరో ఒక అధికారిని అటాచ్ చేస్తారు. వీళ్లే తీసుకుపోయి స్వయంగా చూడొచ్చు, అక్కడున్నవి ఏంటి, బండ్లేంది, డీజిలేంది ఇవన్నీ కూడా కౌన్సిల్ ఉంటది రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఉంది మనకు ప్రత్యక్షంగా పోయి మనం అడగనవసరం లేదు, రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ మనం గనుక అప్లై చేస్తే నీకు బండి నంబర్లతో సహా, జీపీఎస్ ట్రాకర్ లతో సహా, ఫోటోలతో సహా ఇచ్చే రోజులలో ఇలా కావాలని వ్యక్తిగతంగా తెచ్చి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. వాళ్లు అంటే తప్పకుండా వాళ్ల ఫిర్యాదును తీసుకుంటున్నాం.ఈరోజు కమిషనర్ ని ఆదేశిస్తున్నాం, వెంటనే దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకంటే జమికుంట మున్సిపాలిటీలో ఉద్యోగులపైన అంటే ఒక కుటుంబ సభ్యునిపైన, కుటుంబ సభ్యుల దాడి అనే విషయంగా మేము భావిస్తున్నామని ఎందుకంటే ఇందులో పనిచేసే ప్రతి ఉద్యోగి కూడా ఇది మాకు కన్నతల్లి లాంటి కార్యాలయం ఈ కార్యాలయాన్ని ఎవరు ఇబ్బంది పెట్టినా అది కౌన్సిల్ గాని, వితౌట్ కౌన్సిల్ గాని ఎవరినీ కూడా ఉపేక్షించేది లేదు.పట్టణాభివృద్ధికి, పట్టణం యొక్క సంక్షేమం గురించి పాటుపడాల్సినటువంటి నాయకులు గాని, ఈ కార్యాలయంలో పనిచేస్తున్నవాళ్లు గాని ఎవరిని ఎవరు ఇబ్బంది పెట్టినా కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి దీనిపైన విచారణ జరిపి వీళ్లకు న్యాయం చేస్తామని చెప్పి, సదరు ఉద్యోగికి కూడా మేము భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.మీ విధుల పట్ల మీరు మీరు పనిచేసుకోండి, మీకు మేము 100!! మీ పక్షాన మేము మద్దతుగా ఉంటాము కౌన్సిల్ వాళ్ళు గనుక తప్పు చేస్తే వాళ్లని కూడా మందలిస్తామనే విషయం తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పెరియార్ 147వ జయంతి వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

పెరియార్ ఈవీ రామసామి 147 వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు, మేధావులు కలిసి జమ్మికుంట పట్టణంలోనీ సహచర హాస్పిటల్ లో పెరియార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉన్న సామాజిక విశ్లేషకులు మాట్లాడుతూ పెరియార్ చారిత్రక పాత్రను కొనియాడారు. పెరియార్ తన నిండు జీవితాన్నంతా సుదీర్ఘమైన సామాజిక, ఆత్మగౌరవ పోరాటాల్లోనే గడిపాడని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం, ఆత్మగౌరవ పోరాటం, మహిళా విముక్తి, కులవ్యవస్థతో జరిగే అణచివేత, దక్షణాదిపై ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం, తమిళ భాషా, సంస్కృతి పరిరక్షణ, బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్ల కల్పన వంటి ఎన్నో అంశాలపైన పెరియార్ బలమైన ముద్ర ఉందని ప్రస్తుతించారు. పెరియార్ ది సామాజిక విశ్లేషణలో తత్వవేత్తల స్థాయి, రాజకీయాల్లో, పోరాటాల్లో ప్రజలను కదిలించడంలో రాడికల్ స్వభావమని అన్నారు. పెరియార్ పైన తమిళేతర రాష్ట్రాల్లో బాగా దుష్ప్రచారం జరిగిందనీ, అవేవీ నిజం కాదని, తమిళనాడులో వర్గాలకతీతంగా ఆ రాష్ట్ర ప్రజలందరికీ పెరియార్ ఎట్లా ఆరాధ్యుడయ్యాడో అధ్యయనం చేయాల్సిన అవసరం దేశంలో ఈ రోజు మరింత ఎక్కువగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య, విద్యావేత్త డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ద్రావిడ సాహిత్య, సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపకులు కవి వాగ్గేయ కారులు రామంచ భరత్ బీఎస్పీ సీనియర్ నాయకులు మారేపల్లి మొగిలయ్య, అంబాల ప్రభాకర్ (ప్రభు), మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు ఎస్ అచ్యుత్ కుమార్, ఉపాధ్యాయులు ఆవాల నరహరి, మారముల ప్రభు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



కోర్కల్ గ్రామాన్ని సందర్శించిన కమిషనర్ ఆఫ్ పోలీస్...

హైస్కూల్ లో మొక్కలు నాటిన సిపి.....

సి సి కెమెరాల ప్రారంభం.....

ఉచిత కళ్ల అద్దాల పంపిణీ సిపి.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ కోర్కల్ గ్రామాన్నీ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమములో భాగంగా శుక్రవారం కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన కు ఏసిపి మాధవి,రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్సై ఆవుల తిరుపతి,గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్ తో పాటు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ సిబ్బంది,విద్యార్థులు,గ్రామస్థుల కలిసి వనమహోత్సవములో భాగంగా సిపి మొక్కలు నాటాడు. అక్కడి నుండి గ్రామస్థుల విరాళాలతో గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను ప్రారంభించి,పోలీస్ ఆధ్వర్యములో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు తగ్గిన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సమావేశములో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భావితరాల మనుగడకు దోహదపడతాయనీ, వీటిని ప్రతి ఒక్కరూ బాధ్యత గా నాటాలని,వాటిని రక్షించే బాధ్యత గ్రామస్థులదేనని అన్నాడు.నిఘా నేత్రాల ద్వారా నేరాలను పోలీసులు త్వరగా గుర్తించేందుకు ఉపయోగపడతాయన్నారు.అదే గ్రామములో వినాయక మండపాలను సిపి సందర్శించి భద్రత నిబంధలను పరిశీలించి,గ్రామస్థులు నిమజ్జన వేడుకల సందర్భంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని గ్రామస్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు, గ్రామ ఉప సర్పంచ్ అమృత ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.....

పోలీస్ స్టేషన్ లో చిల్డ్రన్ పార్క్ ప్రారంభించిన సిపి.....

వీణవంక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ను శుక్రవారం గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ ,విద్యార్థ లు,సిబ్బంది తో కలిసి సిపి గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ ఈ స్టేషన్ కు గృహ హింస ,భార్యభర్తల వివాదాల వలన వచ్చే ఎక్కువ సంఖ్య లో వస్తుంటారని ,వారి పిలకు కోసం అవసరమని , సిపి నీ కోరగా ఈ పార్క్ ను ఏర్పాటు చేయించరనీ,అందువలన ఆయన సిపి అభినందనలు తెలిపారు ఈ .కార్యక్రమములో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







ప్రశాంతంగా గణేష్ నిమజ్జనాలు....

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి..

లక్ష్య సాధన వెనుక 'పర్పస్' ఉండాలి

సిపి గౌస్ ఆలం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శుక్రవారం హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే శంకరపట్నం మండలం మెట్‌పల్లిలో నిర్వహించిన ఖిపోలీసులు మీకోసంఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కేశవపట్నం పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు తనిఖీ చేశారు.

హుజురాబాద్ పట్టణంలోని నిమజ్జన స్థలాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావుతో కలిసి సిపి పరిశీలించారు. అనంతరం జమ్మికుంటలోని నాయిని చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్)తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. నిమజ్జన వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో వేగవంతంగా పూర్తి చేసేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా జమ్మికుంటలో మూడు క్రేన్లతో పాటు, రెండు చోట్ల బారికేడింగ్, పారిశుద్ధం, విద్యుత్ దీపాల అమరిక, తాగునీటి వసతి, ట్రాఫిక్ నియంత్రణ పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కేశవపట్నం పరిధిలో మండపాల వద్ద పాయింట్ బుక్‌లను తనిఖీ చేసి, అగ్ని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



శంకరపట్నం మండలం మెట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో సిపి గౌస్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు గోల్ కార్డులు, ఫోటో ఫ్రేమ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడాలన్నారు. ఆర్మీలో పనిచేసిన తన తండ్రి స్ఫూర్తితో 25 ఏళ్లకే ఐపీఎస్ సాధించానని తన స్వీయ అనుభవాలను పంచుకున్నారు. లక్ష్యాన్ని చేరుకోవడం మాత్రమే కాకుండా, దాని వెనుక ఉన్న ఖిపర్పస్ఖిను నెరవేర్చడమే నిజమైన విజయమన్నారు. యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉంటూ, క్రీడలు, సృజనాత్మక రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

ఇదే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల నిఘా వ్యవస్థను సిపి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు హెల్మెట్లు, విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వి. మాధవి, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, హుజురాబాద్ మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ వి. శ్రీనివాస్, జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్, ఏఈ నరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకల్లో డీజేలకు అనుమతి లేదు

అతిక్రమిస్తే కఠిన చర్యలు: కమలాపూర్ సీఐ నవీన్

కమలాపూర్: ప్రభాతవార్త.

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి డీజేలకు అనుమతి లేదని కమలాపూర్ ఎస్హెచ్ఓ, సీఐ నవీన్ స్పష్టం చేశారు.శుక్రవారం డీజే నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల్లో నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే డీజే సౌండ్ సిస్టంలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉత్సవ నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు.అలాగే వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా కమలాపూర్ చెరువును మండల తహసీల్దార్, సర్పంచ్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు, ఏర్పాట్లపై సమీక్షించడం జరిగిందని సీఐ నవీన్ తెలిపారు.

ఇప్పపల్లి,సిరికొండ గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కథలాపూర్ (ప్రభాతవార్త)

కథలాపూర్ మండలం సిరికొండ, ఇప్పపల్లి గ్రామాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు, ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి తనిఖీ చేశారు . పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను, వంటశాలల పరిశుభ్రతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ (వివో) బిల్డింగ్స్, అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసి, వాటి ప్రగతిని సమీక్షించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సిరికొండ సర్పంచ్ ముదం రవి , ఇప్పపెల్లి సర్పంచ్ నవీన్, ఆర్డీఓ , డీపీఓ , అడిషనల్ డీఆర్‌డీఓ , డీఈఓ , పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ, తహసిల్దార్ రమేష్, ఎంపీడీఓ శంకర్ , ఎంఈఓ లోకిని శ్రీనివాస్ , ఏపీఓ రాజయ్య , ఏఈ , పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం

కథలాపూర్ (ప్రభాతవార్త)



వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని వైద్య శిబిరం నిర్వహించారు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా , వైద్య శిబిరం అభయ హాస్పిటల్ కోరుట్ల డా,వరుణ్ సాయి, రోహిత్, వైద్య బృందం రోగుల కు చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు , ఈ కార్యక్రమంలో కథలాపూర్, ఆయా గ్రామాల ప్రజలు సుమారు 120 కి పైన ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సంప్రదించి డాక్టర్లచే బి, పి, షుగర్ లాంటి పలు వ్యాధులకు సంబంచించిన వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా, వైద్యుల సలహాలు సూచనలు తీసుకున్నారు, కాశవత్రి వంశీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులకు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఆజీమ్ , రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తొట్ల అంజయ్య, కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యవర్గ సభ్యుడు కల్లెడ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి జవాజి రవి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల సంతోష్, సర్పంచులు తిరుపతి నాయక్, కుంటాల లక్ష్మీ నరేష్,జంగా రంజిత్,ఉప సర్పంచ్ అల్లూరి జనార్ధన్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్,లోక నర్సా రెడ్డి, గాజ ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జగన్ రావు, కారపు గంగాధర్, వాకిటి రాజారెడ్డి, ఆకుల శంకర్, రమేష్ నాయక్, జవాజి చౌదరి ఎండి ఆఫీస్, నాయకులు గడ్డం స్వామి రెడ్డి, తలారి మోహన్, పబ్బ శ్రీను,సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యూత్ సభ్యులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పలు అంగన్ వాడి కేంద్రాల్లో పోషణ మాస సంబరాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

అంగన్‌వాడి కేంద్రములు మార్కండేయ వీధి నెం.1,2 లో పోషణమాస సంబరాలు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత, 25 వ కౌన్సిలర్ కలాల రాధాసాయిచంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణిల్లు, బాలింతలు, పిల్లలు, పిల్లల తలిదండ్రులకు పోషక విలువల పై అవగాహన కల్పించారు. గర్భిణీలకు,బాలింతలకు,పోషణమాసం లో భాగంగ 1000 రోజులు, బాలఅమృతం వంటలు చేసి పిల్లలకు, పిల్లలు తినే విధంగా అవగాహన కల్పించారు. ఆకుకూరలు, కురగాయలు, పాలు, గుడ్లు, పోషకాలతో కల్గిన ఆహార పదార్థాలు తినాలని సూచించారు. మంచి ఆహారం తినడం వలన ఆరో గ్యవంతమైన పిల్లలు పుడుతారని, సంపూర్ణమైన ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కథలాపూర్ (ప్రభాతవార్త)



కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ లు శుక్రవారం ఘనంగా సత్కరించారు, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యా య అవార్డు సాధించినగుండు విజయ్ కుమార్ (తండ్రియల్)తో పాటు, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న టి. మధు కుమార్ (పీజీహెచ్ఎం, బొమ్మెన), కే. శ్రీనివాస్ (పీఎస్‌హెచ్ఎం, పోతారం), టి. శ్రీనివాస్ (ఎస్జీటీ, దుంపేట), ఎమ్.సాయిరెడ్డి (ఎస్జీటీ, బొమ్మెన), పి. రవి (ఎస్జీటీ, పోసానిపేట)లను ఆమె శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ. సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయు

నూతన పెన్షన్ వెరిఫికేషన్

కోరుట్ల, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ ప్రక్రియను బిఎల్ఓ హిమగిరి చేపట్టగా, ఈ వెరిఫికేషన్ ప్రక్రియను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే నూతన పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ ప్రక్రియను పగడ్బందీగా చేపట్టాలి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో పలు వార్డులలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోటీసులు అనేది కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో తప్పుడు లేకుండా అత్యంత కచ్చితంగా రూపొందించడానికి చేపట్టిన ఒక ప్రత్యేక ప్రక్రియ అని ఓటరు వివరాలలో ఏవైనా తేడాలు వ్యత్యాసాలు ఉన్నప్పుడు ఈ నోటీసులు జారీ చేస్తారన్నారు. ఓటర్ల డేటాను పరిశీలించినప్పుడు పలు కారణాలవల్ల బూతు లెవల్ అధికారులు బిఎల్ఓ ద్వారా నోటీసులు అందుతాయి తార్కిక వ్యత్యాసాలు ఓటర్ పేరు వయస్సు తండ్రి /భర్త పేరు లేదా కుటుంబ సభ్యుల వయస్సు వ్యత్యాసాలలో తప్పు ఉండటం 2002 ఓటరు జాబితా లింకు కాకపోవడం ప్రస్తుత ఓటర్ వివరాలు 2002 నాటి ఎస్ఐఆర్ ఓటరు డేటాబేస్ తో మ్యాపింగ్ కాకపోవడం ఇతర కారణాలు ఓటరు నివాసంలో లేకపోవడం వేరే ప్రాంతానికి మారిపోవడం మరణించడం లేదా ఒకే ఓటర్కు రెండు చోట్ల ఓటు ఉండడం వంటి కారణాలు ఓటర్లకు ఎన్నికల సంఘం ఇచ్చిన ఊరట ఈ నోటీసుల విచారణ ప్రక్రియపై ఓటర్లలో ఉన్న గందరగోళాన్ని తొలగించడానికి తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కీలక సడలింపులు ఇచ్చారన్నారు. కుటుంబ సభ్యులు హాజరు కావచ్చు నోటీసులు అందుకున్న ఓటరు స్వయంగా రాకపోతే వారి తరఫున కుటుంబంలోని ఏ ఒక వయోజన సభ్యుడైన ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఎదుట హాజరై వివరాలు సమర్పించవచ్చునని తమకు నోటీసు వచ్చిందో లేదో ఓటర్లు అధికారిక వెబ్సైట్లో లేదా ఎన్నికల సంఘం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో చెక్ చేసుకునే సదుపాయం కల్పించారన్నారు. నోటీసులు వస్తే సరి చేసుకోవడానికి నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా స్పందించాల్సి ఉంటుందని నోటీసులలో పేర్కొన్న సమయం వేదిక ప్రకారం సంబంధిత కార్యాలయానికి వెళ్లి తగిన ఆధారాలు చూపించాలని, ఒకవేళ ఓటు తొలగించబడి ఉంటే కొత్తగా ఓటు హక్కు కోసం ఫారం 6 నిర్దేశిత డిక్లరేషన్ ఫారం సమర్పించవచ్చని తెలిపారు. విచారణకు 11 రకాల డాక్యుమెంట్లు ఎన్నికల సంఘం సూచించిందని అందులో ఏదైనా ఒకదానిని సమర్పించవచ్చున్నారు బర్త్ సర్టిఫికెట్ పాస్పోర్ట్ పదవ తరగతి లేదా విద్యార్హత సర్టిఫికెట్ ప్రభుత్వ ఉద్యోగి పెన్షన్ ఐడి కార్డ్ ఒకటి జూలై 1987 కంటే ముందు ప్రభుత్వ బ్యాంకులు పోస్ట్ ఆఫీస్ లు లేదా ఎల్ఐసి జారీ చేసిన పాత పత్రాలు శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ల్యాండ్ లేదా హౌస్ అలాట్మెంట్ సర్టిఫికెట్ కుటుంబ రిజిస్ట్రేషన్ పత్రాలు ఇందులో ఏదైనా సమర్పించవచ్చునని సూచించారు



ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలిఅర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు, తేడాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, అందజేత, విచారణ, ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యమని, ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అరుణ్, తహసీల్దార్ కృష్ణ చైతన్య , బిఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్డిఎఫ్ నిధులతో నాయి బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణం ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.5 లక్షలతోనాయి బ్రాహ్మణ కుల సంఘ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమం, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కుల సంఘాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రూ.5 లక్షల ఎస్డిఎఫ్ నిధులు మంజూరు చేసి భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కుల సంఘాల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు. భవన నిర్మాణానికి సహకరించిన మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా సెక్రటరీ చేపూరి నాగరాజు, మాజీ జడ్పీటీసీ కుందారపు జలేందర్, సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు బలగం రాజేష్, కాలేజ్ కమిటీ చెర్మెన్ మార్గం నర్సా రెడ్డి, ఉర్మడ్ల నర్సయ్య, దాసరి శంకర్, మామిడి రాజశేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కార్యవర్గం, మర్రిపల్లి గంగాధర్, శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు నవీన్, మధుకర్, రాజేందర్, చందు, ఆర్మర్ రాజేష్, మతిన్, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:
ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత సీపీ స్వయంగా భక్తులకు, పోలీసు సిబ్బందికి అన్నప్రసాదం వడ్డించి సిబ్బందితో కలిసి భోజనం చేస్తూ వారితో ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఐకమత్యం, సమన్వయం, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని కోరారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు సేవాభావంతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని సీపీ పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- అవసరమైన వారికి వైద్యుల సూచనలు, ఉచిత మందులు
- సిబ్బంది ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి
- మేయర్ మహంకాళి స్వామి



గోదావరిఖని, ప్రభాతవార్త: విధుల్లో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, కమిషనర్ అరుణశ్రీ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది కోసం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. మేయర్, కమిషనర్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా పలు అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉద్యోగులు, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు మెడికవర్ ఆసుపత్రి చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు.శిబిరంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్ పబ్బ ఉద్యోగులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 2డీ ఎకో ద్వారా గుండె పనితీరును పరిశీలించడంతోపాటు బీపీ, షుగర్, ఈసీజీ, రక్త పరీక్షలు చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. చికిత్స అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరాన్ని కార్పొరేషన్ ఉద్యోగులు, సిబ్బంది సద్వినియోగం చేసుకున్నారు. మెడికవర్ ఆసుపత్రి కేంద్రం అధిపతి గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, విద్యాసాగర్, మనోజ్, యూనస్, కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు

=ఎస్ అర్ ఎం అపార్ట్‌మెంట్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



ఎన్టీపీసీ,ప్రభాతవార్త: ఎన్టీపీసీ శాలపల్లి రోడ్డులోని ఎస్సార్ఎం అపార్ట్‌మెంట్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం మంథని మున్సిపాలిటీ మూడో డివిజన్ కౌన్సిలర్ మాచిడి రాజు--శారద దంపతులు, ఎస్సార్ఎం నిర్మాణ సంస్థ అధినేత మాచిడి మహేందర్‌గౌడ్--వినూష దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అపార్ట్‌మెంట్ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం మాచిడి రాజుగౌడ్, మాచిడి మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ యజమానులు పాల్గొన్నారు.

రైతుల దోపిడీపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు?

- రైతుకు కోతలు.. మిల్లర్లకు వత్తాసా
- క్వింటాలుకు రూ.145 వరకు నష్టం.. రైతన్న గోడు వినరా
- డిఫాల్ట్ మిల్లులకు ధాన్యం ఎలా కేటాయిస్తారు
- విజిలెన్స్ దాడుల తర్వాత చర్యలేవీ ఎమ్మెల్యేకు బీజేపీ ప్రశ్న
- బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టముక్కల సురేష్‌రెడ్డి



సుల్తానాబాద్, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరుగుతున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టముక్కల సురేష్‌రెడ్డి ప్రశ్నించారు. రైతుల నుంచి అదనపు వసూళ్లు, ధాన్యంలో కోతలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఫాల్ట్ రైస్‌మిల్లులకు ధాన్యం ఎలా కేటాయిస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై ఆయన విమర్శలు చేశారు. కొందరు సివిల్ సప్లై అధికారులు, రైస్‌మిల్లర్లు, గోదాముల నిర్వాహకుల వ్యవహారాలపై ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని ఆరోపించారు.

క్వింటాలుకు రూ.145 వరకు నష్టం
కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చినప్పటి నుంచి సీఎంఆర్‌కు తరలించే వరకు అయ్యే ఖర్చులకు సంబంధించిన నిబంధనలు ఉన్నప్పటికీ, హమాలీ ఖర్చుల పేరుతో రైతుల నుంచి క్వింటాలుకు రూ.50 వరకు వసూలు చేశారని సురేష్‌రెడ్డి ఆరోపించారు. ఒక్కో లారీకి అదనపు తూకం పేరుతో రూ.40 వేల వరకు కోత విధించారని పేర్కొన్నారు. మొత్తంగా రైతు ఒక్క క్వింటాలుకు రూ.133 నుంచి రూ.145 వరకు నష్టపోతున్నాడని, దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.

డిఫాల్ట్ మిల్లులకు ధాన్యం ఎలా?
డిఫాల్ట్‌గా ఉన్న రైస్‌మిల్లులకు ధాన్యం ఎలా కేటాయిస్తున్నారని సురేష్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు. కొందరు మిల్లర్ల వ్యవహారాల కారణంగా ఇతర రైస్‌మిల్లర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలు పాటించని మిల్లర్లు, అధికారులు, గోదాముల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విజిలెన్స్ దాడులపై చర్యలేవీ?
ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడుల అనంతరం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే విజయరమణారావు ప్రజలకు వివరించాలని సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ఎమ్మెల్యే స్పందించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

హైకోర్టులో రిట్ దాఖలు
రైతుల సమస్యలపై హైకోర్టులో రిట్ దాఖలు చేసినట్లు సురేష్‌రెడ్డి వెల్లడించారు. సంబంధిత శాఖలు, అధికారులకు త్వరలో నోటీసులు జారీ కానున్నాయని తెలిపారు. రైస్‌మిల్లర్లు, గోదాముల నిర్వాహకుల వ్యవహారాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ నుంచే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్‌యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్నపటేల్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్‌కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండే శంకరయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు పెర్క రమేష్, నూనె మహేష్‌పటేల్, వీరగోని కిరణ్‌గౌడ్, దాసరి పూర్ణచేందర్, వారికిళ్ల నాగభూషణం, అబ్బోజు రాజానందం, కరెంగుల హరిష్, ఈర్ల ప్రశాంత పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపుదలకే ఇంకుడు గుంతల నిర్మాణం

-గ్రామ సర్పంచ్ కల్వల తిరుపతి



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:
భూగర్భ జలాల పెంపుదలకే ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ కల్వల తిరుపతి పేర్కొన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూరులో శుక్రవారం ఆటో స్టాండ్ సమీపంలోని బోరింగ్ వద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతకు ముగ్గు పోశారు. గ్రామ సర్పంచ్ కల్వల తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని, వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గ్రామంలో నీటి సంరక్షణకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో విరివిగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మిట్టపల్లి రాజేశం, వెంగళ కనకయ్య, మేకల సాగర్, పీఎస్ శ్రీనివాస్, ఎఫ్ఏ మల్లీశ్వరి, నాయకులు మిట్టపల్లి శ్రీకాంత్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది

చదువు ఆపేశారా.. మళ్లీ మొదలుపెట్టండి!

- ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు అవకాశం
- పదో తరగతి, ఇంటర్‌లో చేరొచ్చు
- ఈ నెల 30 వరకు దరఖాస్తులు

గోదావరిఖని, ప్రభాత వార్త:
ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో చదువును మధ్యలో నిలిపివేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మరో అవకాశం కల్పిస్తోంది. 2026--27 విద్యా సంవత్సరానికి పదో తరగతి (ఎస్ఎస్సీ), ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోదావరిఖని ప్రిన్సిపాల్ ఎం.సంజీవయ్య, సమన్వయకర్త పి.రాజారెడ్డి, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త రామడుగు రవీందర్ తెలిపారు.వివిధ కారణాలతో విద్యను కొనసాగించలేకపోయిన వారు, చదువును మధ్యలో ఆపేసిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు కూడా ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను కొనసాగించేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్నవారు గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం 70956 78143 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

మెట్‌పల్లి రైల్వే స్టేషన్‌కు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టులు కల్పించాలి

కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, ఎంపీలకు ఉత్తరాల ద్వారా వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు మెట్ పల్లి లో హాల్ట్ కల్పించాలని కోరుతూ మెట్‌పల్లి అభివృద్ధి, నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు శుక్రవారం పోస్ట్ ఆఫీస్ ద్వారా ఉత్తరాలు పంపించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మెట్‌పల్లి రైల్వే స్టేషన్‌లో తగినన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, విజయవాడ, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుకునేందుకు ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో అదనపు ప్రయాణ ఖర్చులు, సమయం వృథా అవుతున్నాయని, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంతో



పాటు పరిసర గ్రామాల ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్‌పల్లి స్టేషన్‌లో ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్ట్ కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ప్రజలతో కలిసి ఉద్యమం చేపడతామని మెట్‌పల్లి అభివృద్ధి, నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షుడు తోకల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి గట్టయ్య, ప్రధాన కార్యదర్శి గుంటుక సదాశివ్, ఉపాధ్యక్షుడు మార్గం లింగారెడ్డి, కార్యదర్శులు పొట్ట ప్రేమ్, దేశరాజు దేవలింగం, కోశాధికారి నీరటి రాజేందర్, సుఖీభవ సంస్థ చైర్మన్ బొక్కెనపల్లి నాగరాజు, అంబాల జగన్, రాంపల్లి రఘువతి, అచ్చ లింగం, సుంకే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లపై విద్యుత్ శాఖ సమీక్ష

విద్యుత్ లైన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్ పల్లి డివిజన్ లో గణేష్ నిమజ్జనం, దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో విద్యుత్ శాఖ చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలపై మెట్‌పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం అధ్యక్షతన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సమయం లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో డీజేలు, లైట్లు, ఇతర విద్యుత్ పరికరాల ఏర్పాట్ల సమయంలో విద్యుత్ లైన్లకు ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ లైన్ల సమీపంలో



మండపాలు, అలంకరణలు, ఊరేగింపు వాహనాల ఏర్పాట్లను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మండపాల నిర్వాహకులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే స్వయంగా జోక్యం చేసుకోకుండా సంబంధిత విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి వారి సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. పండుగల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్ఈ ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమాలు సురక్షిత వాతావరణంలో జరిగేలా విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో విద్యుత్ డివిజన్ ఇంజనీర్ జి. మధుసూదన్, ఏఈలు, ఏడీఈలు, సబ్‌ఇంజనీర్లు పాల్గొన్నారు.

వై స్ ఎ ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా చక్కర అభిషేకం

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వై స్ ఎ సభ్యులు ఏర్పాటు చేసిన మంటపం లో అధ్యక్షులు పుధరి శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యం లో ఐదవ రోజు శుక్రవారం వినాయకునికి ఘనంగా చక్కర అభిషేకం నిర్వహించారు. పురో హితులు విదుమోళి శర్మ ఆధ్వర్యంలో పంచలోహ వినాయకునికి క్షీరాభిషేకం మరియు పుష్పార్చన,పత్రీ మరియు గరక తో పూజలు నిర్వ హించారు. అనంతరం వివిధ రకాల పళ్ళ తో అభిషేకం నిర్వహించారు. పురోహితులు విదుమోళి శర్మ మాట్లాడుతూ ఈ చక్కర అభిషేకం చేయడం వల్ల సకల పాపాలు హరించుకపోతాయి,మరియు సుఖశాంతోషాలతో ఉంటారని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు



స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ లవకుమార్ దంపతులు,చెట్లపెల్లి చక్రధర్ గౌడ్ ,గుంటక రవి చెట్లపెల్లి దేవేందర్ గౌడ్, గుంటక అరవింద్ , పుధరి నర్సగౌడ్ , జోగా నరేష్,సురుకుట్ల శ్రీనివాస్,మ్యకల శ్రీధర్, చంద్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పాంచజన్య సంకల్ప సభకు ముమ్మర ఏర్పాట్లు

జనసమీకరణ, బస్సులు-వాహనాల ఏర్పాట్లపై నాయకుల సమీక్ష

మెట్ పల్లి, డివిజన్, ప్రభాతవార్త: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 20న కొడంగల్‌లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సభను విజయవంతం చేసేందుకు నాయకులు జనసమీకరణ, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. కోరుట్ల ఇన్‌చార్జి, సంకల్ప సభ పర్యవేక్షకులు డాక్టర్ రఘు ఆదేశాల మేరకు మెట్ పల్లి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మొయినాబాద్ సభ ఇన్‌చార్జి చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ అధ్యక్షుడు కుమారి శివశంకర్ ప్రజాపతి, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బేగరి రాజు, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ సంజీవ రెడ్డితో కలిసి శుక్రవారం సభ ఏర్పాట్లను సమీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి కొడంగల్ సభా వేదికకు ప్రజలు, కార్యకర్తలను తరలించేందుకు చేపట్టాల్సిన జనసమీకరణపై నాయకులు చర్చించారు. సభకు తరలివచ్చే వారి కోసం అవసరమైన బస్సులు, ఇతర వాహనాల ఏర్పాటు, ప్రయాణ మార్గాలు, సమన్వయం తదితర అంశాలను పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని నాయకులు నిర్ణయించారు. సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు పంపిణీ

మల్లాపూర్ ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి దుస్తులు అందించడంతో విద్యార్థులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రమణ, మధుబాబు, శేఖర్, నరేష్ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుని పూజలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాంబాబు దంపతులు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్స్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయకుని పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి మధునాభిషేకం, కనకాభిషేకం, అష్టోత్తర శత సువర్ణ పుష్పాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణలు చేసి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబుసంతోషినీ దంపతులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసం.. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన



మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండలం నడుకుడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శోభారాణి, సర్పంచ్ సమత, ఉప సర్పంచ్ మారుతి, అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి, గాదే, రజిత, జ్యోతి శారద ఇందిర తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో ఉపసర్పంచ్ మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆరెపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ఉపసర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి (75) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. పలువురు మండల తెలంగాణ ఉద్యమ కారులు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. తెలంగాణ ఉద్యమములో భూమి రెడ్డి పాత్ర కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉద్యమకారుల మండల అధ్యక్షులు బట్టి చంద్రమోళి, నాయకులు చల్ల నారాయణ, కూనబోయిన లక్ష్మణ్, మమ్మద్



ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని దాచారం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న మడుపు శ్రీనివాస్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక కాగా శుక్రవారం గ్రామస్తులు ఆయనను సన్మానించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన అభినంద నీయమని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత, మారవేణిరాజు నర్సింగమ్, గజ్జెల దేవరాజు, ముత్యం, రాజు, మల్లయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.



ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

..రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన చోటు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిపి వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే నాయకుడి జన్మదినాన్ని కేవలం హంగూ ఆర్భాటాలతో కాకుండా, వృద్ధుల మధ్య సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా పేర్కొన్నారు. ఆది శ్రీనివాస్ మరిన్ని జన్మదినాలు జరుపుకుంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మునిగల రాజు, సర్ జిల్లా కో ఆర్డినేటర్ జలగం ప్రవీణ్, పసుల వెంకన్న, బండి పర్శరాములు, ఎగుర్ల ప్రశాంత్, గుగ్గిళ్ల భరత్, ఎడ్ల తిరుపతి, గట్టు లింగారెడ్డి, కొంపెల్లి శ్యామ్, ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఒడ్డెపెల్లి రమ, మందాటి శారదా, కొండ భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



ప్రభుత్వ విప్ ఆది కి బర్త్ విషెస్ తెలిపిన కాంగ్రెస్ నేత రాజేశ్వర్ రావ్.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడలోని ఎమ్మెల్యే నివాసంలో బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆయురారోగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షి ంచారు.

రహదారి గుంతలు పూడ్చివేత

ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా తాత్కాలిక చర్యలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట-అనంతారం రహదారిపై బ్రిడ్జి వద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం శుక్రవారం తాత్కాలిక చర్యలు చేపట్టారు. జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో గుంతలుగా మారిన రహదారిని చదును చేయించారు. దీంతో వాహనాల రాకపోకలకు కొంతమేర ఇబ్బందులు తగ్గాయి. గతములో వాహన దారులు ప్రమాదానికి గురైన సందర్భాలు అనేక ఉన్నట్లు వాహన దారులు



పేర్కొన్నారు. చిన్న పాటి వర్షానికే గుంతలుగా ఉన్న రహదారిపై నీరు నిలవడముతో అయోమయానకి గురి అవుతున్నట్లు వాహన దారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారానికి అధికారులు పూనుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.

అసెంబ్లీలో ప్రశ్నిస్తే ఉలిక్కిపడేది ఎందుకు

.అసెంబ్లీ వేదికగా సిరిసిల్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములపై చర్చ జరిగితే బీఆర్ఎస్ నేతలు ఉలిక్కిపడాల్సిన అవసరం ఏముందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ జే టోనీ ప్రశ్నించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఇస్తున్న వివరణలపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. తాత ముత్తాతల నుంచి ఆస్తులు వచ్చాయని చెబుతున్న నాయకులు, ఆ ఆస్తులకు సంబంధించిన పాత రెవెన్యూ రికార్డులు, హక్కు పత్రాలను బహిరంగంగా చూపించాలి అని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమ సమయంలో ప్రభుత్వం భూమి కేటాయించిందని చెబుతున్న వారు, ఆ కేటాయింపు ఉత్తర్వులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు. తంగళ్లపల్లి మండలంలో కొందరు నాయకుల భూములపై గతంలో ఫిర్యాదులు వచ్చాయని, వాటి పై జరిగిన విచారణ వివరాలను వెల్లడించాలని అన్నారు. అలాగే జిల్లెల్ల గ్రామంలోని సాంభవి స్టోన్ క్రషర్ నిర్వహణపై కూడా టోనీ స్పందించారు. క్రషర్ కు అనుమతులు ఉన్నాయా, నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశంపై తాము ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరించామని తెలిపారు. కాలుష్య నియంత్రణ నిబంధనలు, గ్రీన్ బెల్ట్, సీఎఫ్ఓ వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని, గత నెల 22న కాలుష్య నియంత్రణ శాఖ జారీ చేసిన విచారణ ఆదేశాల కాపీ తమ వద్ద ఉందని తెలిపారు. నిబంధనల ఉల్లంఘన ఉంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో నిజనిర్ధారణ



బృందం క్రషర్ ప్రాంతాన్ని సందర్శిస్తుందని తెలిపారు. ఈ నెలాఖరులో సీఎం సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో భూ బాధితులు తమ సమస్యలను వినిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు సర్ కో ఆర్డినేటర్ టోనీ, సర్పంచ్ లు మోర లక్ష్మీ రాజం, సాగర్, నాయకులు బైరనేని రాము, చుక్క శేఖర్, ఎగుర్ల ప్రశాంత్, చేన్నమనేని ప్రశాంత్, ఆరేపల్లి బాలు, మిరాల శ్రీనివాస్ యాదవ్, పరశురాములు, చందు ఎడ్ల తిరుపతి, భరత్, ఉప సర్పంచ్ సందీప్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హమారా ప్రసాద్ దిష్టి బొమ్మ దహనం

అంబేద్కర్ పై కల్పిత రాతలకు నిరసనగా దళిత సంఘాల ఆందోళన

ముస్తాబాద్ ప్రభాత వార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్అంబేద్కర్ పై హమారా ప్రసాద్ రాసిన కల్పిత రాతలను నిరసిస్తూ ముస్తాబాద్ మండలం అవునూర్, తర్కపల్లె గ్రామాల దళిత సంఘాల ఆధ్వర్యములో శుక్రవారం ఆందోళన చేపట్టారు. హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను గ్రామమంతా శవయాత్ర నిర్వహించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తుర్కపల్లె గ్రామానికి చెందిన అంకని భాను మాట్లాడుతూ అంబేద్కర్ పై విష ప్రచారం చేస్తూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. భారత దేశములోని బడుగు, బలహీనవర్గాలకు విద్య సమానత్వం, హక్కులు కల్పించడములో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎంతో కీలక పాత్ర పోషించిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా హక్కులను అనుభవిస్తున్న హమారా ప్రసాద్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కల్పిత రాతలు రాయడం సరి కాదని, ఈ విషయంపై దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. హమారా ప్రసాద్ పై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలను కాపాడేందుకు దళిత బహుజన సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి శివారులో 25 ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసి డెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి గణపతి రెడ్డి,సిఈ లక్ష్మా ండ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన నిర్మాణ స్థలాన్ని,రూపకల్పన మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల పిల్లలకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు వసతి,భోజనం,క్రీడలు,నైపుణ్యాభివృద్ధి వంటి సమగ్ర సౌకర్యాలు అందించడమే ఈ పాఠశాలల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.దాదాపు 2,500 మంది విద్యార్థులకు,300 మంది సిబ్బందికి ఉపయోగపడేలా ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు ఆధునిక విద్యా సదుపాయాలను ప్రభుత్వం కల్పించబోతోందన్నారు.ఎండి గణపతి రెడ్డి ప్రణాళికలకు అనుగుణంగా పాఠశాల భవనాలను నాలుగు అంతస్తుల రూపంలో నిర్మిస్తున్నామని,ఇందులో భాగమైన క్రీడా మైదానం,పాఠశాల బ్లాక్,వసతి గృహాల స్థలాలను పరిశీలించినట్లు వివరించారు. అనంతరం విపక్షాల విమర్శలపై స్పందిస్తూ, కొందరు సీనియర్ నాయకులు కావాలని అభివృద్ధి పనులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఇక్కడ లభించే మోరం అమ్మాల్సిన అవసరం ఎవరికీ లేదని, అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించవద్దని హితవు పలికారు.గతంలో 2008 ఇందిరమ్మ



రాజ్యంలో అర్బన్ హౌసింగ్ కాలనీలో ఇళ్లు కేటాయిస్తే,ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఎనిమిది నెలల పాటు కనీసం ఒక్క విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించిందని,కానీ నేడు అదే కాలనీలో 1,500 కుటుంబాలు నివాసముంటున్నాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచులు బొలిశెట్టి గంగారెడ్డి,కట్ట రాజేందర్, నోముల శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో హకీం,ఏఈ శశి, జగిత్యాల అసెంబ్లీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కర్నె భూమిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముఖీద్,నాయకులు అబ్బారి మల్లేశం గౌడ్, నలువల సురేష్,ఏఎంసీ డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి, సదానందం,స్వామిరెడ్డి,తంగెళ్ల రమేష్,ఏనుగు మల్లారెడ్డి శేఖర్,ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

కొల్వాయిలో అదిలాబాద్, నిర్మల్ ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపాలి..

ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ రంగు లక్ష్మణ్, పాక్స్ చైర్మన్ నవీన్ రావు.

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామ బస్టాండ్ వద్ద అదిలాబాద్ మరియు నిర్మల్ ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులకు స్టాప్ కేటాయించి, బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం కొల్వాయి గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్, పాక్స్ చైర్మన్ పోల్సాని నవీన్ రావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు ఎమ్మెల్యేను కలిసి ప్రయాణికుల సమస్య లను విన్నవించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగు లక్ష్మణ్ మాట్లాడుతూ కొల్వాయి గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న చిన్నకొల్వాయి, ఆరెపెల్లి, నేదునూర్, దొంతాపూర్, కొమురంపల్లి, డెంకేశ్వర్ తదితర గ్రామాల ప్రజలకు కొల్వాయి బస్టాండే



ప్రధాన కేంద్రమని తెలిపారు. అదిలాబాద్, నిర్మల్ మార్గాల్లో తిరిగే ఎక్స్‌ప్రెస్ బస్సులు కొల్వాయి వద్ద ఆగకపోవడంతో రోజువారీ ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కావున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొల్వాయి బస్టాండ్ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులకు అధి కారికంగా స్టాప్ మంజూరు చేసేలా ఆర్టీసీ ఉన్నతాధి కారులతో మాట్లాడాలని కోరారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, వెంటనే ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొల్వాయి బస్టాండ్ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఆటోలో మరిచిపోయిన బంగారం,నగదు పోలీసులకు అప్పగించిన చల్గల్ డ్రైవర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పడాల సురేష్ తన నిజాయితీని చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆయన ఆటోలో ప్రయాణిస్తూ పొరపాటున తన పర్సును సీట్లోనే వదిలి వెళ్లారు. ఆ పర్సులో సుమారు అర తులం బంగారం,1,000 రూపాయల నగదుతో పాటు కొన్ని ముఖ్యమైన గుర్తింపు కార్డులు ఉన్నాయి. ప్రయాణికురాలు దిగిపోయిన తర్వాత ఆటోను గమనించిన డ్రైవర్ సురేష్‌కు ఆ పర్సు లభించింది.ఏమాత్రం స్వార్థం లేకుండా,తన నైతిక విలువలను చాటుకుంటూ ఆయన ఆ పర్సును తక్షణమే జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్‌కు అప్పగించారు. ఆటో డ్రైవర్ అందించిన వివరాల ఆధారంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది దర్యాప్తు చేసి,పర్సు పోగొట్టుకున్న బాధిత మహిళను గుర్తించారు. .పోగొట్టుకున్న తన విలువైన



సొత్తు తిరిగి లభించడంతో ఆ మహిళ ఆటో డ్రైవర్ సురేష్‌కు, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సురేష్ ప్రదర్శించిన నిజాయితీ,సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, బాధ్యతాయుతమైన పౌరుడిగా వ్యవహరించిన సురేష్‌ను టౌన్ ఇన్స్పెక్టర్,పోలీస్ సిబ్బంది,అభినందించారు.

ప్రైమ్ హైట్స్‌లో ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త పట్టణంలోని దరూరు క్యాంప్ ప్రైమ్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో కొలువైన విఘ్నేశ్వరుని సన్నిధిలో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు వేడుకలను పురస్కరించుకుని, శ్రీమాన్ జగన్ ఆచార్య ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కుంకుమార్చనలు చేపట్టారు. మహిళలు కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ స్వామివారికి విశేష పూజలు చేశారు. అనంతరం సతీష్, గంగాధర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమ్ హైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రాహ్మండాబేరి నరేష్, ఉపాధ్యక్షులు మేనేని రవీందర్ రావు, కార్యదర్శి శంకర్, కోశాధికారి చీటి భూపాల్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వరుణ్ కుమార్‌లతో పాటు కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



పురానిపేట ఆంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

భక్తి శ్రద్ధలతో మహిళల కుంకుమ పూజలు



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల పట్టణం పురానిపేటలోని శివాంజనేయ కళ్యాణ మండపంలో కొలువైన గణనాథుని సన్నిధిలో శుక్రవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజున మహిళలచే సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు.విఘ్నాలను తొలగించే వినాయకుడిని నవరాత్రులలో పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు. అందులోనూ శుక్రవారం మహిళలు కుంకుమతో అమ్మవారి స్వరూపంగా భావించి గణపతిని అర్చించడం వల్ల సౌభాగ్యం, సంతాన సౌఖ్యం, కుటుంబంలో ఐశ్వర్యం, సుఖశాంతులు వెల్లివిరుస్తాయని నమ్మకం.వినాయకుడికి ఎరుపు రంగు కుంకుమ అత్యంత ప్రీతికరమైనది. కుంకుమార్చన చేయడం వల్ల కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.ఈ పుణ్య కార్యక్రమంలో బట్టు సుజాత, చెట్ల జానకి, బట్టు దీప, రాగి రమ్య, గరిపెల్లి శ్రీలక్ష్మి, కోటగిరి పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మంగేళలో ఘనంగా పోషణ్ మాసం వేడుకలు...

చిన్నారులకు పౌష్టికాహారమే ప్రాణాధారం..

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ .

సువర్ణిర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగెళ గ్రామంలో పోషణ మాసం షెడ్యూల్లో భాగంగా స్థానిక అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ మాసం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు.సమాజంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పోషణ్ మాస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, పిల్లలకు ఇంట్లోనే తయారుచేసిన పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ శ్రీమతి ఎస్. సువర్ణ పిలుపునిచ్చారు. పిల్లల ఎదుగుదలకు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని ప్రతిరోజు అందించాలి.విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా లభించే ఆకుకూరలు, పప్పు దినుసులు, సీజనల్ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజు క్రమం తప్పకుండా బాలామృతం తినిపించాలని సూచించారు.ఈ వేడుకల సందర్భంగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషకాహార అవగాహనపై వీధుల్లో ర్యాలీ నిర్వహించి, హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. సతీష్, పంచాయతీ కార్యదర్శి వినోద్, ఏ.ఎన్.ఏం దీవెన, ఏం.ఎల్.హెచ్.పి సరిత,అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, సుమలత, ప్రమీల, ఆశ కార్యకర్త సరిత ,తల్లులు, కిశోర బాలికలు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గణేశ్ నిమజ్జన ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయనీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచన మేరకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు నేతృత్వంలో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయనీ ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు..నగరంలోని పలు కాలనీల్లో పర్యటించిన కేంద్ర మంత్రి, గణనాథులను దర్శించుకుని ఉత్సవాల నిర్వహణపై అధికారులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు జరగాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థ ఉత్సవాల బడ్జెట్‌ను గతేడాది ఉన్న రూ. 70 లక్షల నుంచి ఏకంగా కోటిన్నర రూపాయలకు పెంచిందనీ తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లను విద్యుత్ కాంతులు, పూలతో సుందరంగా అలంకరించడంతో పాటు భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాద వితరణ ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన యాత్రలకు



ఇబ్బంది కలగకుండా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే ప్యాచ్‌వర్క్ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. ఇక మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో తొలిసారిగా నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో కార్యాలయంలోనే వినాయక ప్రతిష్టను నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఖర్చుకు వెనుకాడకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాలుపంచుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మేయర్, డిప్యూటీ మేయర్లు తెలిపారు.

కాలిపోయిన మహిళ మృతదేహం గుర్తింపు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ గ్రామం కళ్యాణి గార్డెన్స్ సమీపంలో ఈ నెల 17వ తేదీన లభ్యమైన గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని ఆమె కుటుంబ సభ్యులు గురువారం రాత్రి గుర్తించారు. మృతురాలు కరీంనగర్ కాపువాడకు చెందిన రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీరాముల రాంచంద్రం రెండవ కుమార్తె కవిత (47) అని పోలీసులు నిర్ధారించారు. మీడియాలో వచ్చిన వార్తలు, ఫొటోల ఆధారంగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పరిశీలించి గుర్తింపు పట్టారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కవిత భర్త రమేశ్ (దేవాదాయ శాఖ ఉద్యోగి) 2014లో అనారోగ్యంతో మరణించడంతో, కవితకు అదే శాఖలో కారుణ్య నియామకం కింద అటెండర్ ఉద్యోగం లభించింది. ప్రస్తుతం ఆమె మంకమ్మతోటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 17 మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో కవిత తన తల్లి ఇంటికి వచ్చి, సెల్‌ఫోన్, డబ్బులను అక్కడే ఉంచి వెళ్లిపోయారు. అనంతరం ఒక బ్యాగ్‌తో కళ్యాణి గార్డెన్స్ వైపు నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. కవిత కొంతకాలంగా తీవ్ర మానసిక ఆరోగ్య సమస్యలతో



బాధపడుతూ హైదరాబాద్, కరీంనగర్‌లోని పలువురు వైద్యుల వద్ద చికిత్స పొందుతున్నారు. వైద్యుల సూచన మేరకు గతంలో ఆమెకు ఎలక్ట్రోకన్వల్సివ్ థెరపీ (షాక్ ట్రీట్మెంట్) కూడా అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె గతంలో పలుమార్లు బావిలో దూకడానికి, కత్తితో గాయపరుచుకోవడానికి, 15 పారాసిటమాల్ బిళ్ళలు మింగి ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు కాపాడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై తమకు ఎవరిపైనా అనుమానం లేదని, ఆమె మానసిక ఒత్తిడి కారణంగానే పెట్రోల్ లేదా కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఉండవచ్చని తండ్రి శ్రీరాముల రాంచంద్రం పోలీసులకు తెలిపారు. పోస్టుమార్టం నివేదికల ఆధారంగా సమగ్ర దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములు వాపస్ తీసుకుంటుంది

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ భారతి రీసర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం సందర్శించి, రీసర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే ప్రక్రియను అధికారులు, సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే పూర్తయింది, సర్వేలో ఎదురవుతున్న సమస్యలు, భూ వివరాల నమోదు ప్రక్రియ తదితర అంశాలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే పనుల పురోగతిని పరిశీలిస్తూ, ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులపై అధికారులతో సమీక్షించి, రైతులు



భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కబ్జా లో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే అనంతరం గుర్తించి ప్రభుత్వం కచ్చితంగా వాపస్ తీసుకుంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీమతి శర్మిల, తహసీల్దార్ కనకయ్య, సర్పంచ్ అలువాల శంకర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మార్గం పనులు పరిశీలించిన కలెక్టర్

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం నుంచి గునుకులపల్లి వరకు లంబాడిపల్లి మీదుగా నిర్మించే ఇంటర్మీడియట్ రోడ్డు(5.5 మీటర్లు) మార్గాన్ని శుక్రవారం కలెక్టర్ చిత్రా మిశ్రా, కరీంనగర్ ఆర్డిఓ షర్మిలతో కలిసి పరిశీలించారు. ఏడున్నర (7.5) కిలోమీటర్ల మేర ఈ రోడ్డు నిర్మించనున్నారు. ఇందులో ఆరున్నర (6.5) కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి హ్యామ్ పథకం కింద నిధులు మంజూరవగా ఈ ప్రక్రియ టెండర్ దశలో ఉంది. మిగతా ఒక కిలోమీటర్ మేర రోడ్డు నిర్మించేందుకు ఈ రూట్ ను గ్రామాల వారీగా కలెక్టర్ పరిశీలించారు. తహసీల్దార్ కనకయ్య, ఇంజనీరింగ్ అధికారులు జనార్దన్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తగ్గనున్న దూర భారం గునుకులపల్లి చిగురుమామిడి వరకు లంబాడి పల్లె మీదుగా నిర్మించే ఈ రోడ్డు ఇందుర్తి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి గ్రామాలను కలుపుతుంది. ఈ



రోడ్డు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు దూర భారం తగ్గనుంది. వారి వెంట డీపీఆర్ఈ జనార్దన్, పీఆర్ ఏఈ నిరంజన్, సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

బొమ్మకల్‌లో పేకాట రాయుళ్ల అరెస్ట్: రూ. 12,000 నగదు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ నేచర్ క్యూర్ హాస్పిటల్ సమీపంలో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనుముల నిరంజన్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు దాడి చేసి వాసిరి మల్లయ్య, ఆరెపల్లి విక్రమ్ కుమార్, ఐతం రవి, మంజుల తిరుపతి, సాయవేణి పరశురామ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 12,000 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. జూదం, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని, అవసరమైతే రౌడీషీట్‌లు కూడా ఓపెన్ చేస్తామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

ఏఎన్ఎం మహిళా అభ్యర్థుల నియామక నోటిఫికేషన్

కొత్తపల్లి,సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)

కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ (టి జి ఎం ఎస్) ఎ ఎన్ ఎం (ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైఫ్) పోస్టుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవని కొత్తపల్లి మండల విద్యాధికారి ఆనంద్ తెలిపారు అర్హతలు తప్పనిసరిగా మహిళా అభ్యర్థి అభ్యర్థులకు మాత్రమే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ నుండి ఏఎన్ఎం శిక్షణ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. వయస్సు, ఎంపిక తేదీ నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాల వయస్సు సడలింపు ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 21, 2026 నుండి సెప్టెంబర్ 28, 2026 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును. దరఖాస్తులను మండల వనరుల కేంద్రం, కొత్తపల్లి లో సమర్పించాలి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత తేదీలలో తమ దరఖాస్తులను విద్యార్హత ధ్రువీకరణ పత్రం, ఏఎన్ఎం శిక్షణ సర్టిఫికెట్, వయస్సు ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం ప్రతులతో జత చేయాలని సూచించారు.

అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా కుంకుమ పూజ మహోత్సవం



కొత్తపల్లి సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)

అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో కుంకుమ పూజ నిర్వహించడం గొప్ప ఆచారమని కుంకుమ పూజ మహోత్సవాన్ని చాలా గొప్పగా వేడుకగా నిర్వహించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ప్రతిష్ఠచినటువంటి గణపతి మండపంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మాట్లాడారు కుంకుపూజూ మహోత్సవం నిర్వహించడం మహాలక్ష్మి మాత కృప అనీ అమ్మవారిని కొల్వడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు మహాలక్ష్మి మాతను వివిధ రూపాల్లో కొల్వడం జరుగుతుందని వివిధ రూపాల్లో కొలిచిన వారికి తప్పనిసరిగా శుభఫలాలు కలుగుతాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వెల్లడించారు వేడుకలలో భాగంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించారు అమ్మవారి యొక్క కృపా కటాక్షములు పొందడానికి ప్రత్యేకంగా తయారు చేసినటువంటి జ్యోతులతో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైదికులు కార్యక్రమం అనంతరం విశేష సంఖ్యలో విచ్చేసిన అందరికీ ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మహిళ అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

జమ్మికుంట మున్సిపాలిటీలో మరో వివాదం...

సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్‌కు మద్దతుగా మున్సిపల్ అధికారులు, కార్మికులు..

మున్సిపల్ కౌన్సిలర్ ఆడియో వైరల్ ..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో గతంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఆవినీతి, అక్రమాలకు సంబంధించి విజిలెన్స్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులు విచారణ నిర్వహించిన విషయం విధితమే. ఈ వ్యవహారంలో ఏడుగురు ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలతో పాటు 32లక్షల పై చిలుకు రికవరీకి సిడిఎంఏ ద్వారా నోటీసులు జారీ ఆయినట్లు అదికారులు వెల్లడించిచగా, ఈ వ్యవహారం పూర్తిగా శాంతించకముందే తాజాగా జమ్మికుంట మున్సిపాలిటీలో మరో వివాదం తెరపైకి రావడం పట్టణంలో చర్చానీయంశంగా మారింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం, ఫిర్యాదులు చేయడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.

తాజాగా డిజీల్, లోకెన్ల వ్యవహారం, సానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై కౌన్సిలర్ల ఆరోపణలు, ఓ కౌన్సిలర్ మాట్లాడినట్లు చెబుతున్న ఆడియో వైరల్ కావడం పట్టణంలో చర్చానీయంశంగా మారింది. జమ్మికుంట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న ఇల్లందుల రమేష్‌కు 28వార్డు కౌన్సిలర్ ఫోన్ చేసి డిజీల్ టోకెన్ ఇవ్వాలని కోరగా, అందుకు గాను తాను పూర్తి బాధ్యతలు తన వద్దలేవని, డిజీల్ బాధ్యతలు కమీషనర్ పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని రమేష్ ఆడియోలో సమాదానం ఇచ్చారు. ఆ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ పట్టణంలో ఈ విషయం దావనంగా వ్యాప్తిచెందింది.

నల్లబ్యాడ్జీలతో మున్సిపల్ అధికారులు, పారిశుద్య కార్మికుల నిరసన..

సానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై ఆరోపణలు, కౌన్సిలర్ ఆడియో వ్యవహారాన్ని నిరసిస్తూ సానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు మద్దతుగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్య కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ఇద్దరు కౌన్సిలర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ విధుల్లో జోక్యం చేసుకోకుండా, ఉద్యోగులు ప్రశాంతంగా పనిచేసే వాతవారణం కల్పించాలని కోరారు. కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఒక మున్సిపల్ అధికారిని అవమానించేలా మాట్లాడడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్ తమకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటూ, పారిశుద్య కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సహకరిస్తున్నారని కార్మికులు తెలిపారు. ఆయన దళితుడు అయినందుకే కావాలని ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం తగదని పారిశుద్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్, కమీషనర్ గుట్టల మల్లిఖార్జునస్వామికి వినతి పత్రం అందజేసారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ అవకతవకలకు పాల్పడుతున్నారని కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు అసత్య ఆరోపణలు చేయడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలను మున్సిపల్ పారిశుద్య కార్మికులు తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మున్సిపల్ పాలనలో ఎవైన అవకతవకలు జరిగితే సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని ఉద్యోగులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవద్దని వారు కోరారు. ఇది ఇలా ఉండగా.. ఈ వ్యవహారానికి సంబంధించి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. తన విధులకు ఆటంకం కల్గించారని ఆరోపిస్తూ ఒక కౌన్సిలర్, కౌన్సిలర్ భర్తపై ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

పాలన ఓటు వైపు..?

వరుస వివాదాలు, ఆరోపణలు, ఫిర్యాదులతో జమ్మికుంట మున్సిపాలిటీలో అతలాకుతలం అవుతున్న ఈ వేళ మున్సిపల్ పరిపాలన ప్రజలకు అవసరమైన పారిశుద్య, తాగునీరు, రహదారులు, కనీస మౌళిక వసతులపై దృష్టి పెట్టాల్సిన మున్సిపల్ పాలనలో అంతర్గత విభేదాలు, ఆరోపణలు కొనసాగడంపై పట్టణ ప్రజలు పాలన వైపు వెళ్తుందని..? ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిజీల్ టోకెన్ల వ్యవహారంలో అసలు వాస్తవం ఏమిటి..? సానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయా..? వైరల్ అవుతున్న ఆడియో పూర్తి సందర్భం ఏమిటి..? అన్న అంశాలపై మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయాల్సిన ఎంతైన ఉందని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.



జమ్మికుంటలో ఘనంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలో ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి డాక్టర్ చీమ శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు మద్దూరి శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర, త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు డాక్టర్ చీమ శ్రీనివాస్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరింత కాలం ప్రజా ఉద్యమాల్లో సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరె రమేష్ రెడ్డి,ఉద్యమకారుడు రచ్చ గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాతకాల ఓదెలు, పట్టణ ఉపాధ్యక్షులు రామ్ రాజబాబు, కొంగరి రవీందర్, బిట్ల రమేష్, బిట్ల శ్రీనివాస్, యేబుషి ఓదెలు, బిట్ల తిరుపతి, రేణిగుంట్ల రజినికర్, మారుమూల లక్ష్మయ్య, మోతే సారయ్య, ఎంగిత కొమరయ్య, గుండ్ల గణపతి, బండారి సమ్మయ్య, ఎర్రన్న, తిరుపతి, నాగన్న ప్రసాద్, ఉడుత రత్నాకర్, పెరమల్లు సుదర్శన్ గౌడ్ ఉద్యమకారులు పాల్గొన్నారు.



గూడూరులో ఘనంగా కుంకుమార్చన పూజా కార్యక్రమం

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీరామకృష్ణ పరమహంస ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుని సన్నిధిలో శుక్రవారం కుంకుమార్చన పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుమారు 120 మంది ఆడపడుచులు ఉపవాస దీక్షతో పాల్గొని కుంకుమార్చన చేశారు. దాదాపు రెండు గంటలకు పైగా సాగిన ఈ పూజలో పంతులుగారు చెప్పిన మంత్రోచ్ఛారణతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.సాధారణంగా కుంకుమార్చన పూజను ఒకరు లేదా ఇద్దరితో చేయిస్తారని, కానీ ఇక్కడ గ్రామంలోని ఆడపడుచులందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా 120 మందితో ఒకేసారి కుంకుమార్చన చేసుకునే గొప్ప అవకాశాన్ని శ్రీరామకృష్ణ పరమహంస ట్రస్ట్ భక్తులు కల్పించడం అభినందనీయమని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఏటా ఇలాంటి కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ట్రస్ట్ నిర్వాహకులు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ముందుకు రావడం గర్వకారణమని పూజలో పాల్గొన్న మహిళలు తెలిపారు.ప్రతి సంవత్సరం ఇదే విధంగా కుంకుమ పూజా కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని శ్రీరామకృష్ణ పరమహంస ట్రస్ట్ భక్తులు, నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ భక్తులు, గణేష్ విగ్రహ దాతలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



ప్రజలకు పేషంట్ సేఫ్టీ డే పై అవగాహన సదస్సు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన ఆధ్వర్యంలో ప్రజలకు పేషంట్ సేఫ్టీ డే మీద అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాసు హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సేవలు పొందుతున్న ప్రతి రోగికి సేఫ్,క్వాలిటీ రోగికి భద్రత వైద్యం అందించే సమయంలో సంభవించే ప్రమాదాలను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులు అయిన గుండె జబ్బులు,మధుమేహం, క్యాన్సర్ శ్వాసకోశ వ్యాధుల చికిత్సలో రోగులకు



సురక్షి తమైన వైద్యం అందేలా చూడడం తప్పులను నివారించడం వైద్య చికిత్స మందుల వాడకం రోగ నిర్ధారణలో జరిగే పొరపాట్లను తగ్గించడం,రోగుల భాగస్వామ్యం, వైద్య చికిత్స నిర్ణయాలలో రోగులు వారి కుటుంబ సభ్యుల భాగస్వామ్యం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.కార్మికులకు అసంక్రమిత్ర వ్యాధులు రక్తపోటు,మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. ..వడ్డెర కాలనీ లో డ్రై డే ఫ్రైడే...డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ వైద్య సిబ్బంది వడ్డెర కాలనీ వాసులకు డ్రైడే ఫ్రైడే,డ్రై డే ట్యూస్డే మీద అవగాహన కల్పించారు.డ్రై డే పాటించడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా, పుట్టకుండా,కుట్టకుండ ఉండడం జరుగుతుందని డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా మన దరికి రావని ఒకవేళ డ్రైడే పాటించకపోతే అనారోగ్యం బారిన పడతారని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని,అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సదానందం,శరత్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్ రాజు, ఆరోగ్యశాఖ సిబ్బంది సాజిదా పర్వీన్,నరేందర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ గుడిబండ వినాయకుడిని దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ప్రభాత వార్త.కమలాపూర్:

శ్రీ కంఠమహేశ్వర కళామండలి ఆధ్వర్యంలో కమలాపూర్ గుడిబండ వద్ద నెలకొల్పిన వినాయకుని మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, తహసీల్దార్ సురేష్ కుమార్, ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్సై దిలీప్ లు వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నాలు తొలగించి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో కళామండలి అధ్యక్షుడు మార్క అశోక్, సభ్యులు మార్గ రవి, పబ్బు మల్లేష్, మండ బిక్షపతి, పచ్చిమట్ల రాజేష్, బాలసాని రవి, జేరిపోతుల శ్రీనివాస్, పబ్బు వీర గౌడ్, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని అవమానించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, విద్యార్థి సంఘాల ఆందోళన



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాజ్యాంగాన్ని అవమానించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ , విద్యార్థి సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి, హమారా ప్రసాద్ చిత్రపటాలను దహనం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని, రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్‌ను కించపరిచేలా పుస్తకాలు రచిస్తూ దుష్ప్రచారానికి పాల్పడటం వెనుక ఆరఎస్ ఎస్ – బీజేపీ శక్తుల ప్రోత్సాహం స్పష్టంగా ఉందని ఆరోపించారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సామాజిక న్యాయాన్ని అందించిన మహనీయుడిని అవమానించడాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ రూపకర్తపై నిరాధార ఆరోపణలు చేస్తూ విలువలను దిగజార్చుతున్న వారిపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్‌ను కించపరిచేలా వ్యవహరించిన వ్యక్తిని ప్రసాద్‌ను దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ప్రత్యేకించి ఎస్సీ రిజర్వుడ్ స్థానాల నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించి నిందితుడికి తగిన శిక్ష పడే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఆరఎస్ ఎస్ – బీజేపీ కుట్రలను తిప్పికొడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బాలసాని లెనిన్, జిల్లాల ప్రశాంత్, ఈదునూరి ప్రేమ్, ఎమ్.ఆర్.పి.ఎస్. నాయకులు అంబాలా నరేష్, కల్వల మల్లేష్, పెరుక సాగర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, మైస రాజేష్, పెరక సత్యనారాయణ, గొట్టే రాజయ్య, కట్కూరి సందీప్, కొంకటి లింగమూర్తి, కుమ్మరి నవీన్, బర్ల రాకేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హరిపురంలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, అన్నదానం



ఓదెల,ప్రభాతవార్త: ఓదెలమం డలంలోని హరిపురం గ్రామంలో గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ చేశారు.గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా గుండేటి రజిత--ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు, అన్నదానం



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లె, హరిపురం గ్రామంలో వినాయకుని సన్నిధిలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పిట్టల ఎల్లయ్య పల్లి లో అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ దంపతులు పిట్టల సరిత--రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హరిపురం గ్రామంలో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని సర్పంచ్ గ్యార వేణి విజయ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు
ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదగిరి స్వామి, బండి రాజ్‌కుమార్, తూడి సతీష్, రాయల ప్రశాంత్, దావల్ల ప్రవీణ్, అనవేనా సంతోష్, జుజ్జుర్ అనిల్, లింగయ్య, కొమురయ్య, రాజు హరిపురం గ్రామంలో మారబోయిన పర్వతాలు యాదవ్ బేరం అనీలు సింగారపు కుమారు ఆసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా కుంకుమ పూజ..

- గణనాథుని సన్నిధిలో మహిళల ప్రత్యేక పూజలు

- ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న కార్యక్రమం



సుల్తానాబాద్, ప్రభాతవార్త: పూసాల రోడ్‌లోని మనం గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా కుంకుమ పూజ మహోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుని సన్నిధిలో బ్రహ్మశ్రీ కందుకూరి ఈశ్వరాచారి అయ్యగారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని సామూహికంగా కుంకుమ పూజ చేశారు.మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమం సందర్భంగా వేద మంత్రోచ్ఛారణలతో పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.మనం గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఎనిమిదేళ్లుగా మహా కుంకుమ పూజను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటా మహిళా భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మనం గణేష్ అసోసియేషన్ అధ్యక్షుడు కొయ్యడ రమేష్, వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవి,గరిగే శ్రీనివాస్, ఆవుల శివకుమార్, నల్ల సంపత్, పూసాల రామకృష్ణ, కొయ్యడ శంకర్, కొరపాటి సంపత్, కొరపాటి రవిచంద్ర, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

దేశీయ రైతాంగ ప్రయోజనాలకు విఘాతం కలిగించే వాణిజ్య ఒప్పందాలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్,

రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న

పెద్దపల్లిలో ఘనంగా రైతు సదస్సు



పెద్దపల్లి, ప్రభాతవార్త:
దేశీయ రైతాంగ ప్రయోజనాలకు విఘాతం కలిగించే వాణిజ్య ఒప్పందాలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న స్పష్టం చేశారు. పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి. గార్డెన్స్‌లో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న సారథ్యంలో భారీ రైతు సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ఏలేశ్వరం వెంకటేష్, దుర్గం నగేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వతంత్ర దేశంలో సాగు చేసే పేదలకు దున్నే వానికే భూమి అనే నినాదంతో పోరాటాలు వచ్చాయని, నేడు ప్రత్యేక ఆర్థిక మండళ్లు, పరిశ్రమల పేరుతో కార్పొరేట్ శక్తులకు వేలాది ఎకరాలను కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వాలు సాగు భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ప్రభుత్వాలు రైతులకు అన్ని రకాల సబ్సిడీలు ఇస్తున్నట్లుగానే, మన దేశంలోనూ వ్యవసాయాన్ని నమ్ముకున్న కోట్లాది కుటుంబాల శ్రేయస్సు కోసం ఉచిత లేదా నాణ్యమైన విత్తనాలు, రాయితీ ఎరువులు, సాగునీరు, గిట్టుబాటు ధర, శీతల గిడ్డంగుల వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అమెరికాతో జరిగిన వాణిజ్య చర్చల్లో వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు, సుంకాల అంశాలు ఉన్నందున, దీనివల్ల మన దేశ రైతులపై పడే భారాన్ని బేరీజు వేసి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ దిగుమతుల ప్రభావంతో దేశీయ రైతులు నష్టపోకుండా తగిన మార్కెట్ రక్షణ కల్పించాలని, ఎగుమతులకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని వక్తలు కోరారు. భవిష్యత్తులో విదేశాలతో ఒప్పందాలు చేసుకునేటప్పుడు రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ ఆహార భద్రతను కాపాడటానికి బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు కేటాయించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను తూచా తప్పకుండా అమలు చేసి వ్యవసాయాన్ని లాభసాటి ఉపాధిగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కే. విశ్వనాథ్, గోపగాని సారయ్య గౌడ్, కోడిపుంజుల రాజన్న, తాండ్ర సదానందం, పోరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమామహేశ్వర్, గాండ్ల మల్లేశం, గుమ్మడి కొమురయ్య, పులిపాక రవీందర్, రాజు, అంజన్న, బొంకూరు లక్ష్మణ్, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, శంకర్, సది, ఎల్. భీమన్న, తిగుట్ల రాములు, గూళ్ల రాజు, బియ్యాల స్వామి, యాదన్న, నరేంద్ర చారి, సీపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు. పిట్టల రమేష్, తూండ్ల రాజన్న, గోస్కుల రమేష్, కాసర్ల మల్లేశం, బుర్రగడ్డ రవి, తొలిపొద్దు అంజన్న, గోమేల సమ్మన్న బృందంచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఎస్జీఎఫ్ఐ వాలీబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన గాయత్రి విద్యార్థులు

- పెద్దపల్లి జిల్లా స్థాయికి అర్హత:

పాఠశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రభాతవార్త:
ఎస్జీఎఫ్ఐ వాలీబాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారని పాఠశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు అప్పన్నపేట వేదికగా నిర్వహించిన జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ బృందం అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించింది. ఇందులో భాగంగా ఎనిమిదో తరగతికి చెందిన కే. గౌతం అండర్ 14 విభాగంలోను, తొమ్మిదో తరగతికి చెందిన జి. ప్రభాస్ అండర్ 17 విభాగంలోను ప్రథమ స్థానాలు కైవసం చేసుకుని పెద్దపల్లి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్ కుమార్, మహేందర్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

కొండగట్టు ను రెండుసార్లు సందర్శించిన కేసీఆర్

6వందల కోట్లు ఇస్తానన్న కేసీఆర్ అనా పైసా ఇవ్వలేదు

కొండగట్టు అభవృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

65 మంది మృతికి కారణమైన ఘాట్ రోడ్డును అభవృద్ధి చేయాలి

చొప్పదండి లో వంద పడకల ఆసుపత్రి ఎక్యుప్మెంట్స్ కు 4 కోట్లు మంజూరు చేయాలి

అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరిన చొప్పదండి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అయిన చొప్పదండి నియోజకవర్గం లోని అతి ప్రధానమైన దేవాలయం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి అభివృద్ధి చేయాలని, 65 మంది మృతికి కారణమైన ఘాటు రోడ్డును అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేయాలని శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కొండగట్టు దేవస్థానం కు రెండుసార్లు వచ్చి ఒకసారి 100 కోట్లు, మరోసారి 500 కోట్లు మంజూరి చేస్తానని గత ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం సాక్షి గా ప్రకటించి అనా పైసా కూడా ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని ఎమ్మెల్యే సత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ముందడుగు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం గొప్పదండి నియోజకవర్గం లోని కొండగట్టు దేవాలయాన్ని కూడా అత్యధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. దేవాలయం మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన ప్రతిపాదనలు,



ఘాటు రోడ్డుకు సంబంధించిన పనులను కొనసాగించేందుకు నిధులు మంజూరు చేయాలంటూ ఇప్పటికే సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విన్నవించడం జరిగిందని, సంబంధిత అధికారుల తో చర్చించి ఎస్టిమేట్ వేయడం జరిగిందని దానికి సంబంధించిన నిధులను త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చొప్పదండి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయిందని, కానీ ఎక్విప్మెంట్ కోసం నాలుగు కోట్ల నిధులు మంజూరు చేసినట్లయితే త్వరలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వాన్ని కోరారు. సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ కొండగట్టు మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన ఎస్టిమేట్ కై ఇప్పటికే అధికారులను పంపించడం జరిగింది. మాస్టర్ ప్లాన్ కి సంబంధించి పనులను పూర్తి చేసి త్వరలో నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. 65 మంది మృతికి కారణమైన ఘాట్ రోడ్డును కూడా పరిశీలించి ప్రతిపాదనలు అధికారులతో తయారు చేయించామని, మంజూరు చేసి త్వరలో ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే చొప్పదండి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి కి సంబంధించిన విషయం ఇప్పటికే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువచ్చారని, నిధులను త్వరలోనే మంజూరు చేయించి మంత్రి శ్రీధర్ బాబుతో పాటు తాను కూడా వెళ్లి ప్రారంభోత్సవంలో పాల్గొంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కొండగట్టు దేవాలయ మాస్టర్ ప్లాన్ అభివృద్ధికి, ఘాటు రోడ్డు నిర్మాణానికి, చొప్పదండి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి ఎక్యుప్మెంట్స్ కు నిధులు మంజూరు చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించడంతో ఎమ్మెల్యే మేడిపల్లి మంత్రి కోమటిరెడ్డి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం సుందరీకరణలో అశోకచక్రం ఏర్పాటు చేయాలి

వినతి పత్రం ఇచ్చిన బిజెపి దళిత మోర్చా

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేస్తున్న నిర్మాణంలో భారత రాజ్యాంగ గ్రంథం, నాలుగు సింహాల జాతీయ చిహ్నాంతో పాటు మరో గుర్తుగా పిడికిలి గుర్తును ఏర్పాటు చేస్తున్నారని, దాని స్థానంలో అశోకచక్రాన్ని ఏర్పాటు



చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు కోరారు.ఈ మేరకు కొత్తూరి అశోక్, బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ కి వినతిపత్రం అందజేశారు.డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, వారి విగ్రహం సుందరీకరణలో జాతీయ భావాలు, రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే విధంగా జాతీయ చిహ్నాలు ఉండాలని వారు పేర్కొన్నారు. పిడికిలి గుర్తు ఒక రాజకీయ పార్టీ గుర్తును పోలి ఉందని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, దాని స్థానంలో భారతదేశానికి ప్రతీకగా నిలిచే అశోకచక్రాన్ని ఏర్పాటు చేయడం సముచితమని తెలిపారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు చిల్లా శ్రవణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శెంకర్, జిల్లా ఎండోస్మెంట్ సెల్ కన్వీనర్ వడ్లూరి సుధాకర్ పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం రామన్నపేట విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు లోడ్ రిలీఫ్ కారణంగా మద్దుట్ల , రాంపూర్ 33 కె వి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోగల మద్దుట్ల, రాంపూర్, ఓబులాపూర్ , రాంపూర్ వడ్డెర కాలనీ గ్రామాలలో సరఫరా నిలిపివేయబడుతుందని, అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని రామన్నపేట విద్యుత్ ఏఈ ఆకునూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు,

చెరువులకు హద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాలి

మల్యాల, ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావం ఒకవైపు, చెరువుల ఆక్రమణ మరోవైపు తో భూగర్భ జలాలు అడుగంటి పోవడమే కాకుండా చెరువులకు రక్షణ లేకుండా పోయి, భవిష్యత్తు తరాల మనుగడ కు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉన్నందున అధికారులు చెరువుల హద్దులను గుర్తించి, ఆక్రమణల నుండి రక్షి ంచాలని మల్యాల తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు, మల్యాల లో పలు చెరువులు ఆక్రమణలకు గురైనప్పటికీ సమంత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని, ఎల్ నినో ప్రభావంతో వర్షాకాలంలో కూడా ఎండాకాలం తలపిస్తుందని, రానున్న రోజుల్లో సాగు,తాగు నీటి లభ్యత లేక కరువు పరిస్థితులు రాకముందే చెరువులను రక్షి ంచుకుని నీటిని సంరక్షి ంచుకునే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు,



గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి

మల్యాల, ప్రభాతవార్త:

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీస్ శాఖకు సమాచారం అందించి నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిర్వాహకులు పోలీసుల సూచనలను పాటించాలని మల్యాల ఎస్ ఐ సందీప్ కోరారు,గణేష్ నిమజ్జనానికి తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి సూచించిన ప్రదేశంలోనే నిర్వహించాలన్నారు, నిమజ్జనం సమయంలో శిక్షణ పొందిన ఈతగాళ్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, మద్యం సేవించి, అలజడులు సృష్టిస్తే చట్టరీత్యాచర్యలు తప్పన్నారు, శోభాయాత్రలో పోలీస్ నిబంధనలకు లోబడి నిర్వాహకులు తగిన వాలంటీర్లను నియమించుకొని ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని ఎస్ఐ సందీప్ సూచించారు,



చొప్పదండి వార్త



అన్నప్రసాదం వితరణకు బియ్యం అందజేత

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పడండి మండలం రుక్మాపూర్ గ్రామంలో పలు వినాయక మంటపాలను బీజేపీ జిల్లా నాయకులు దొంతిసారపు శైలజ సంపత్



సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవార్చుకొలని, గ్రామస్థులు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చాల్లగా ఉండాలని ఘననాతడును వేడుకున్నట్లు సంపత్ తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న పలు మనటపాల్లలో అన్న ప్రసాద వితరణ కోసం 25.కిలోల బియ్యం చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పోలీసుల సూచనలు విధిగా పాటించాలి

ఘనంగా సిపికి సత్కారం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గణేష్ నిమజ్జన వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఉత్సవాల నిర్వహణలో పోలీసుల సూచనలు విధిగా పాటించాలని కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్పష్టం చేశారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని మారుతీనగర్‌లో ప్రతిష్టించిన మహా గణపతిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహాగణపతిని దర్శించుకోవడానికి విచ్చేసిన సిపిని గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, వేద పండితుడు రాకేష్ శర్మ చేతుల మీదుగా సిపి వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండపం వద్ద నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్ల పట్ల సిపి గౌస్ ఆలం హర్షం వ్యక్తం చేశారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు శాంతిభద్రతల పరిరక్షణకై పోలీసు శాఖకు సహకరించాలని మండప సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసిపి వి. మాధవి, టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ వి. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ తాళ్లపెల్లి రమేష్, నాయకులు నల్ల సుమన్, నల్ల బాలరాజు తో పాటు మండప నిర్వాహకులు వినయ్, సతీష్, శ్రీనివాస్, శ్రీకాంత్, నరేష్, వరప్రసాద్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో పాల్గొన్న హుజూరాబాద్ ఆర్డీవో జలకుమారి..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామంలో రీ సర్వేకై గ్రామ సభ నిర్వహించగా శుక్రవారం హుజూరాబాద్ ఆర్డీవో జలకుమారి హాజరయ్యారు. గ్రామసభకు అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ మూడెడ్ల కుమారస్వామి, ఉప సర్పంచ్ చెట్ల వినీత, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. హుజురాబాద్ ఆర్డీవో జలకుమారి మాట్లాడుతూ చిన్నకోమాటిపల్లి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే లో అందరూ రైతులు పాల్గొని మీరు కాస్తూ, కబ్జాలో ఉండి దున్నుతున్నటువంటి భూమిని కొలతలు చేపించుకోగలరని రైతులకు సూచించారు. మీ భూమి కి సంబంధించి ఉన్నటువంటి సమస్యలన్నీ తీర్చుటకు ఒక మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆమె తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్స్ మాట్లాడుతూ గత 70, 80 సంవత్సరాల కింద జరిగిన సర్వే రికార్డులను బేస్ చేసుకుని ఇప్పటివరకు సర్వే చేయుచున్న సరైన రికార్డు లేనందున ఎన్నో సమస్యలు తీర్చలేకుండా ఉన్నామని, ఇప్పుడు భూభారతి కొత్త చట్టం ప్రకారం మళ్లీ సర్వే జరుగుతున్నందున రైతులందరూ సర్వే టీమ్ కు మీరు సహకరించినట్లయితే పూర్తిస్థాయి సర్వే నిర్వహించి క్యూఆర్ కోడ్ కలిగిన ఎల్. పి.ఏం ల్యాండ్ పార్సల్ మ్యాప్ మీకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తదుపరి మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అట్టి సమస్యలను రాతపూర్వకముగా అధికారులకు విన్నవించిన ఎడల మీ యొక్క సమస్యలను పరిష్కరించుటకు చాలా వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ రావు, తాసిల్దార్ ఇల్లంతకుంట మనోజ్ కుమార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే హుజురాబాద్ గాజుల వెంకటరత్నం, ఇల్లంతకుంట మండల గిర్దవార్ రంజిత్ రెడ్డి, మండల సర్వేయర్ గాలి సత్యనారాయణ, రవళిక ఎ.ఈ.ఓలతో పాటు పలువురు పాల్గొన్నారు.

గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

చందుర్తి :ప్రభాతవార్త

ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ ఇలవేల్పు అయిన చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గోవిందరాజుల స్వామి వారిని దర్శించుకుని పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా అర్చకులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలకగా. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో. అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు



సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడిగే లావణ్య అనిల్ ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ మాజీజడ్పిటిసి నాగం కుమార్ నాయకులు ఎగోలపు శ్రీనివాస్. సంతపురి బాలు. కటకం మల్లేశం. ధర్మపురి శ్రీనివాస్. రామిని సాయి. దూది శ్రీనివాసరెడ్డి. మోకినపల్లి దేవరాజు. ఎనగంటి శంకర్. నాగరాజు. స్వామి. ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటి కోసం ll. 75 లక్షలు మంజూరు

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంచినీటి సమస్య పరిష్కారం కోసం లక్షల 11,75 వేల రూపాయలను మంజూరు చేసినట్లు చందుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గొట్టే ప్రభాకర్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదినం సందర్భంగా రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండల కేంద్రానికి తాగునీటి కోసం నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. రక్షిత మంచినీటి భావి నుండి పైప్ లైన్ ఏర్పాటు కోసం ఈ నిధులు మంజూరు కావడం



జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సత్య గౌడ్ నాయకులు దారం చంద్రం. ఉలిసే అంజయ్య. ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

చందుర్తి : ప్రభాతవార్త

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో



ఆది శ్రీనివాస్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జమల్లేశం. నాయకులు దారం చంద్రం. పులి సత్యం. ఇందూరి మధు. సంతపురి బాలు.ధర్మపురి శ్రీనివాస్. ఏనుగుల లచ్చిరెడ్డి. లింగంపల్లి బాబు. ఎండి అజీమ్. ఎగోళపు శ్రీనివాస్. ఈసరి శీను. మల్లారం రాజయ్య. గసికంటి ప్రభాకర్. ఎదురుగట్ల అజయ్. తిరుపతి. చంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

తల్లిదండ్రుల ఆశీస్సులతో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

పదవికంటే తల్లిదండ్రుల ఆశీర్వాదమే గొప్పదని చాటిన ఎమ్మెల్యే

..భీమన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు.. అమ్మానాన్నల చెంత ఆత్మీయ క్షణాలు

.వేములవాడ ప్రభాతవార్త

: హోదా ఎంత ఉన్నా ఎదుగుదల ఎంత ఎత్తుకు చేరినా మనసుకు తొలినిలయం తల్లిదండ్రులే. జన్మనిచ్చిన వారి ఆశీర్వాదమే జీవితానికి నిజమైన బలం. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదినం సందర్భంగా ఈ మానవీయ సందేశాన్ని ఆచరణలో చూపించారు.జన్మదిన వేళ భక్తిశ్రద్ధలతో భీమన్న సన్నిధిని చేరుకున్న ఆది శ్రీనివాస్, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారి పాదాలకు నమస్కరించి




ఆశీర్వచనం తీసుకున్నారు. ప్రజాజీవితంలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తున్నా తన జీవితానికి మూలమైన తల్లిదండ్రుల చెంత గడిపిన ఆ క్షణాలు ఆత్మీయతను చాటాయి.ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా ఒకవైపు బాధ్యతలు తనను కన్న తల్లిదండ్రుల పట్ల మరోవైపు ఆప్యాయత ఈ రెండు కోణాలు ఆయన జన్మదిన వేడుకల్లో కనిపించాయి.

ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్.

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విప్ హాజరై కేక్ కట్ చేసారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ నాయకులు కోరుకున్నారు. అనంతరం ఆహ్లాద పర్వతంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదిన సందర్భంగా



దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు విప్‌కు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. అనంతరం విప్ తల్లిదండ్రుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, ఆలయ చెర్మెన్ సామ మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

జీవో 97ను వ్యతిరేకిస్తూ వినూత్న నిరసన



వేములవాడ ప్రభాతవార్త

:జీవో నంబర్ 97ను వ్యతిరేకిస్తూ శ్రీ రాజరాజేశ్వర లోకల్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. శుక్రవారం లంచ్ అవర్‌లో ఉద్యోగులు వెనక్కి నడుస్తూ నిరసన వ్యక్తం చేశారు.జీవో 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమ పూజలు



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక గణపతి మండపం వద్ద చైతన్య యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కష్టాలు, విఘ్నాలు తొలగాలని ఆ విఘ్నేశ్వరునికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు

భీమన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు..తల్లిదండ్రుల ఆశీర్వచనం.




: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తల్లిదండ్రులను కలిసి వారి ఆశీర్వచనం తీసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్ ద్వారా ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు.మరోవైపు ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని వేములవాడ తెలంగాణ చౌక్‌లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

రూ.20 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందింది. వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ.20 లక్షల విలువైన 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనారోగ్యం, వైద్య ఖర్చులు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.అత్యవసర వైద్య పరిస్థితుల్లో కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.





ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, సంబంధిత ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వకుళభరణం శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరుకలు..

ప్రభాత వార్త కోనరావుపేట కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాల నకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్నారు.అని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు మంగళవారం కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ జింక రేవతి కరుణాకర్ తోపాటు పలువురు ప్రభుత్వ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



సింగిల్ విండో చైర్మన్ కు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త కోరేం సింగిల్ విండో చైర్మన్ గా నియామకమైన వన్నెల మమత రమణారెడ్డి ని కోరేం సింగిల్ విండో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ , బోయినిపల్లి మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ. సాంబ లక్ష్మిరాజు, కాంగ్రెస్ నాయకులు ఏం రెడ్డి.సురేందర్ రెడ్డి. జవ్వాజి ధనుంజయ్ నేరెళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ స్నేహంతో మట్టి గణపతి పూజలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా మట్టి గణపతిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతిని పూజిస్తున్నామన్నారు. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగదని, భక్తితో పాటు సామాజిక బాధ్యతను కూడా చాటుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బొజ్జ గణపయ్యకు భక్తిశ్రద్ధలతో పూజలు అందించడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా శేఖర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామ గౌడ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా ఉయ్యాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా ఉయ్యాల బాలాజీ, క్యాషియర్ గా నాగుల అరవింద్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల తిరుపతి, కార్యదర్శిగా బొడిగ నవీన్, గౌరవ అధ్యక్షులుగా నాగుల ప్రశాంత్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బత్తిని లక్ష్మయ్య, ఉయ్యాల బాలరాజు, వంగ తిరుపతి, బండారి మహేందర్, నాగుల పరుశురాం, ఉయ్యాల అనిల్, చింతలకోటి పరశురాం, చింతలకోటి రమేష్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో వార్డు సభ్యులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు ఎంతో సేవలు చేస్తున్నారని వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు, ప్రత్యేక ఇన్సూరెన్స్, వార్డు సభ్యులు అకాల మరణం చెందితే వారికి పరిహారం లాంటి పలు అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. త్వరలో ఇందిరా పార్కు వేదికగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మద్యం మత్తులో యువకుడి మృతి

మర్రిపల్లిలో విషాద ఘటన.. కేసు నమోదు



వేములవాడ రూరల్ ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రె అవినాష్ (22), తండ్రి శంకరయ్య, మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. అవినాష్ తన వృత్తి ద్వారా వచ్చిన ఆదాయాన్ని మద్యం సేవించేందుకు, ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మద్యం సేవించడం మానుకోవాలని తల్లిదండ్రులు పలుమార్లు సూచించినప్పటికీ అతడు వినలేదని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మద్యం సేవించిన అనంతరం ఇంట్లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

వేములవాడ వార్త



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సత్యం పరామర్శ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మంగళవారం బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన తాళ్లపల్లి లత పుట్టుకతో అంగవైకల్యంతో ఉన్న నలిమెల మహేందర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. కష్టకాలంలో ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, మార్కెట్ చైర్మెన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , సెస్ డైరెక్టర్ కొట్టే పల్లి సుధాకర్ సర్పంచులు నల్ల మోహన్ , నాయకులు రమణ రెడ్డి , కొలుపుల ప్రవీణ్,సింగల్ విండో డైరెక్టర్ సతీష్ ,రమేష్ ,నగేష్ ,ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి, సాంబ లచ్చయ్య,ముచ్చ శేఖర్ రెడ్డి ,ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ,నాగార్జున, అతికం చంద్రయ్య గౌడ్,గంగయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త :: బోయిన్ పల్లి మండలం లోని స్తంభం పల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు ప్రబల కుండా ఉండాలంటే అప్రమత్తత అవసరం అని తెలిపారు.ఇళ్ల వద్ద ఖాళీ డబ్బాల్లో వర్షం నీళ్లు నిలవకుండా చేయాలని,దోమల వ్యాప్తిని అరికట్టాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ మోతీరాం నాయక్.

రుద్రంగి ప్రభాత వార్త :ప్రభుత్వ ఆస్తులు ఎవరు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోతీరాం నాయక్ హెచ్చరించారు.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దర్నా ఎల్లయ్య అనే వ్యక్తి నాగారం చెరువుకు వెళ్ళే దారిని ధ్వంసం చేసాడంటూ ఇదే గ్రామానికి చెందిన నంద్యాడపు అంజయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించాడు. భాదితునికి నాగారం చెరువుకు వెళ్ళే దారిలో రెండున్నర ఎకరాల సాగుభూమి ఉందని, అతను ప్రతి రోజు ఆ పొలం వద్దకు వెళ్తడని, అటుగా వెళ్ళకుండా ఆ భూమి నాదంటూ దారిని జేసిబీ తో ధ్వంసం చేసాడని, ఎందుకు ఇలా చేసావని భాదితుడు అడుగగా దుర్భుషలాడని భాదితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్ళి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా కోసం ముందస్తు కార్యాచరణ

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో

కేబినెట్ సబ్ కమిటీ సమావేశం

మంథని ప్రభాతవార్త:

గోదావరి పుష్కరాలు 2027కు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించేందుకు టీజీఎస్ఆర్టీసీ తరఫున ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు . గోదావరి పుష్కరాల్లో భక్తుల సౌకర్యం కోసం వారి ఏర్పాట్ల కోసం శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుష్కరాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా రోజుకు 1,568 బస్సులను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ బస్సులు రోజుకు సుమారు 6,740 రౌండ్ ట్రిప్పులు నిర్వహించేలా, తద్వారా రోజుకు సుమారు 4,74,293 మంది భక్తులను బస్సుల ద్వారాతరలించేలా ఏర్పాట్లు ప్రతిపాదించామన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పుష్కర ఘాట్లకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపించనున్నట్లు తెలిపారు . ప్రత్యేక సేవల నిర్వహణ కోసం సుమారు 35 డిపోలను వినియోగించనున్నట్లు తెలిపారు .కరీంనగర్ రీజియన్‌లోని గోదావరిఖని, హుజూరాబాద్, హుస్నాబాద్, జగిత్యాల, కరీంనగర్-1, కరీంనగర్-2, కోరుట్ల, మంథని, సిరిసిల్ల, వేములవాడ డిపోలతో పాటు ఇతర రీజియన్లలోని డిపోలను కూడా పుష్కరాల సేవలకు వినియోగించనున్నట్లు తెలిపారు .భక్తుల రద్దీకి అనుగుణంగా ముఖ్యమైన పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక బస్ టెర్మినల్స్, బస్ పాయింట్లు, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన్నట్లు తెలిపారు . పోచంపాడు, కందకుర్తి, దోంచండ, తడిబొల్లి, కాళేశ్వరం తదితర ముఖ్య ఘాట్ల వద్ద తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు .తాత్కాలిక ఏర్పాట్ల కోసం సుమారు రూ.7.60 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు



తెలిపారు . భక్తుల సౌకర్యార్థం తాగునీరు, బెంచీలు, సీటింగ్, లైటింగ్, హైమాస్ట్ లైట్లు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్, తాత్కాలిక షెల్టర్లు, టెంట్లు వంటి సదుపాయాలను కల్పించనున్నా మన్నారు .అదేవిధంగా, పుష్కరాల సందర్భంగా 14 బస్ స్టేషన్ల ఆధునీకరణ, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని . ఇందుకు సుమారు రూ.130 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు తెలిపారు . ధర్మపురి, గోదావరిఖని, నిజామాబాద్, నవీపేట్, రంజని, కొత్తగూడెం, భద్రాచలం, చెన్నూరు, లక్సెట్టిపేట, బాసర, కాళేశ్వరం, మంథని, మంచిర్యాల తదితర బస్ స్టేషన్లను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు .పుష్కరాల సమయంలో బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ప్రత్యేక బస్ పాయింట్ల నిర్వహణపై ముందస్తు ప్రణాళికను రూపొందిస్తామని,ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్టీసీ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు . గోదావరి పుష్కరాలకు వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యమన్నారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు సీతక్క, శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించేందుకు అల్పాహార కార్యక్రమం దోహదం

హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సమన్వయంతో విద్యార్థులకు అల్పాహారం

ప్రతిరోజూ అల్పాహారంతో పాటు పాలు, రాగిజావ అందిస్తున్న ప్రభుత్వం

విద్యార్థుల నుంచి అల్పాహారం

నాణ్యత, రుచిపై అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్

విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

రామగిరి ప్రభాతవార్త

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం దోహదపడు తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించా రు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి అల్పాహారం నాణ్యత, రుచి, పరిమాణంపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల ఏకాగ్రతకు అల్పాహారం దోహదం ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు అల్పాహారం తీసుకోవడం వల్ల ఆకలి సమస్య లేకుండా చదువుపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయో గపడుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు, రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే అల్పాహారం నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ




వహించాలని,కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతిరోజూ అందిస్తున్న అల్పాహారం ఎలా ఉంది, రుచిగా ఉంటుందా, పాలు లేదా రాగిజావ అందుతున్నాయా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు వారి విద్యాభ్యాసానికి అవసరమైన అనుకూల వాతావరణం కల్పించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంథని జేఎన్టీయూలో బీటెక్ ఈవెనింగ్ క్లాసులు నిర్వహించాలి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు బీటెక్ కోర్సు చేసుకు నేందుకు మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఈవెనింగ్ క్లాసులు నిర్వహించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్‌కు వినతిపత్రం సమర్పించారు. డిప్లొమా పూర్తి చేసి సింగరేణిలో పనిచేస్తున్న తమకు బీటెక్ ఉన్నత చదువులు, పదోన్నతులకు ఉపయోగపడతాయని తెలిపారు. సంస్థలో వెయ్యి మందికి పైగా డిప్లొమా ఉద్యోగులు ఉన్నారని, మంథని జేఎన్‌టీయూతో సింగరేణికి ఎంవోయూ ఉన్నందున మైనింగ్, మెకానికల్, ఈఈఈ కోర్సుల్లో ఈవెనింగ్ తరగతులు నిర్వహించాలని కోరారు. దీనిపై యూనివర్సిటీ ఉన్నతాధికారులతో చర్చించి ఈవెనింగ్ క్లాసులు నిర్వహించేందుకు కృషి చేస్తానని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు.



మంథని వార్త

మంథని గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గా గుండా రాజు



మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా గుండా రాజు ను నియమిస్తూ ఉత్తర్వులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం అందజేశారు. గతంలో మంథని గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా పనిచేసిన తనకు శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా నియమించడం పట్ల గుండారాజు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బోయినిపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా గుండా రాజు పేర్కొన్నారు. గుండా రాజుకు శ్రీ గౌతమేశ్వర దేవాలయ చైర్మన్ పదవి రావడం పట్ల మంథని పట్టణంలోని ముదిరాజు కులస్తుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు

గణపతి పూజల్లో పాల్గొన్న చైర్మన్ దంపతులు



మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్ అయన సతీమణి మాజీ ఎంపీటీసీ పొడ్నాల ప్రవళిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

నేడు మండల ప్రజా పరిషత్ సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి పనులపై సర్పంచ్‌లు, అధికారులతో సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఉదయం 11గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుందని పేర్కొన్నారు. సర్పంచ్, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

ధర్మపురి వార్త

ఎస్టీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఎస్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఏడుమోటాలపల్లి, రాజారాంపల్లి, మద్దులపల్లి తండాల్లో నిర్వహించిన మీడియా సమావేశాల్లో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు ఎస్టీ సంక్షేమానికి పలు చర్యలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. తండాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టాలని, గిరిజన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తండాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, నున్సావత్ చిరంజీవి నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీరా హరిలాల్ నాయక్, గిరిజన నాయకులు నాగావత్ తిరుపతి నాయక్, భూక్యా మోతిలాల్ నాయక్, భూక్యా తిరుపతి నాయక్, అజ్మీరా జగ్మాల్ నాయక్, భూక్యా రాజేశం నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, సర్పంచ్ కాసెట్టి వీరేశం, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, బొమ్మెన స్వామి, ఉప్పులంచ లక్ష్మణ్, మడిగెల తిరుపతి, గిరిజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే రక్తహీనతకు చెక్

ఆరు నెలలు నిండిన పిల్లలకు బాలమృతం ప్రారంభించాలి:

సీడీపీవో వీరలక్ష్మి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

పోషకాహారంతోనే రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు.పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇబ్రహీంనగర్ సెక్టార్ పరిధిలోని రాపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీడీపీవో వీరలక్ష్మి మాట్లాడుతూ తల్లులు రక్తహీనతకు గురికాకుండా అందుబాటులో ఉన్న పోషకాహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు.చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు బాలమృతం ప్రారంభించి, వయసుకు తగిన పోషకాహారం అందించాలన్నారు.పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ఎదుగుదలపై తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాపల్లె సర్పంచ్ బుర్ర సుధారాణి, ఉప సర్పంచ్ నల్ల పృథ్వీరాజ్, అంగన్వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు విజయ, వనిత, ఆయా అంజమ్మ, ఏఎన్ఎం పుష్ప, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, తల్లులు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కోరారు. శుక్రవారం పెగడపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీకాంత్ అధ్యక్షతన మండల స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి, గ్రామాల్లో అమలవుతున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వలు గ్రామాల్లో డయాలసిస్ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని దేవికొండ సర్పంచ్ సురేందర్ రావు కోరారు. గ్రామాల్లో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉందని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని లేగలమర్రి సర్పంచ్ ఎలుక టూరి రవి కోరారు.కీచులాటపల్లి, రాజారాంపల్లి, లేగలమర్రి, ఎల్లాపూర్ గ్రామాల విద్యార్థులు పదో తరగతి విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఎల్లాపూర్ పాఠశాలను పదో తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలని కీచులాటపల్లి సర్పంచ్ రాచకొండ ఆనంద్ కోరారు. మద్దులపల్లి తండాలోని వాటర్ ట్యాంక్ విద్యుత్ సౌకర్యం లేక నిరుపయోగంగా ఉందని, విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలని సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి కోరారు.పెగడపల్లి నామాపూర్ మీదుగా కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో నామాపూర్ శివారులో పైప్‌లైన్ పనుల అనంతరం రహదారి దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నామాపూర్ సర్పంచ్ ఆసంపల్లి రజిత తెలిపారు. రహదారికి మరమ్మతులు చేపట్టి తారురోడ్డు వేయాలని కోరారు. గ్రామాల్లో అంటువ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని మ్యాక వెంకయ్యపల్లి సర్పంచ్ జీల రాకేష్ కోరారు.ఆరవెల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, నమోదు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరవెల్లి సర్పంచ్ భవాని తెలిపారు. నంచర్లలోని రెండు వార్డుల్లో మురుగు కాలువలు లేక పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అక్కడ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కుంటాల వనజ కోరారు. నందగిరిలోని రెండు పడక గదుల ఇళ్లకు విద్యుత్ సౌకర్యం లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ ధనియాల రజిత కోరారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను సర్పంచులు గుర్తించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అధికారులు కూడా ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, తహసీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్, ఎంపీఓ శశికుమార్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నరేష్, పశువైద్యాధికారి డాక్టర్ హేమలత, విద్యాధికారి సులోచన, విద్యుత్ ఏఈ హరీష్ రావు, ఏపీవో అనిల్, గ్రామాల సర్పంచులు ఒ రుగల అరుణ, రాచకొండ ఆనంద్, ఇస్లావత్ రమేష్ నాయక్, వెల్మ బలరాం రెడ్డి, ఎలకటూరి రవి, నామ సురేందర్ రావు, మోకినపల్లి గోపాల్, ఉప్పులంచ భవాని, బండారి మనమ్మ, ధనియాల రజిత, కాసవేణి కుమార్, కుంటాల వనజ, మేక శ్రీవాణి, ఐతర వేణి లక్ష్మణ్, కాపరవేణి చామంతి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

పదో తరగతి విద్యార్థినులకు పరీక్షల సన్నద్ధతపై మార్గనిర్దేశం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థినులకు చదువుతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)బి.ఎస్. లత సూచించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం వంటగదిని తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ ప్రకారం రోజువారీగా ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడి భోజనం నాణ్యత, రుచి తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని ఆదేశించారు.అనంతరం పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడిన అదనపు కలెక్టర్.. వారి విద్యాభ్యాసం, పరీక్షల సన్నద్ధతపై మార్గనిర్దేశం చేశారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం తదితర సౌకర్యాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. తహసీల్దార్ మహమ్మద్ మజీద్, ప్రిన్సిపాల్ పద్మ, ఆర్ ఐ లు జీవన్, బాపురెడ్డి ,ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

ఎండపల్లి ప్రభాతవార్త



ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపంలో కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుండి వినాయకునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పూలతో అలంకరణ చేపట్టారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వినాయకునికి కుంకుమలతో అర్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకుడు జైన రాజేశం, మాట్లాడుతూ ఐక్యతతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పూజ అనంతరం భక్తులకు పూజారి నర్సింగరావు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, తాటి పెల్లి ఈశ్వర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎనగందుల అశోక్, అక్కెనపల్లి చంద్రయ్య, విగ్రహ దాత చిన్న భూమయ్య, సభ్యులు, మహిళా భక్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదానంలో కొత్త ఒరవడి.. ప్లాస్టిక్‌కు చెక్ !

- స్టీల్ ప్లేట్లు.. స్టీల్ గ్లాసులు.. పర్యావరణ పరిరక్షణకు బాసట

- టీచర్స్ కాలనీ గణేష్ మండపంలో వినూత్న కార్యక్రమం.. గుజ్జుల కుమార్--సౌజన్య దంపతుల సేవకు ప్రశంసలు

- పునర్వినియోగ వస్తువులతో అన్నప్రసాద వితరణ ఆదర్శనీయం: కమిషనర్ ఆకుల వెంకటేశ్





పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:
అన్నదానం అంటే ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మాత్రమే కాదు.. ఆ సేవా కార్యక్రమం ద్వారా సమాజానికి ఓ మంచి సందేశాన్ని అందించడమూ సాధ్యమేనని నిరూపించింది పెద్దపల్లి టీచర్స్ కాలనీలోని 5వ వార్డు. గణేష్ మండపంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ప్లాస్టిక్, పేపర్ వినియోగానికి స్వస్తి పలికి.. స్టీల్ ప్లేట్లు, గ్లాసులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు వినూత్న బాట వేశారు.కౌన్సిలర్ గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

'ఇదే మార్పు.. ఇదే బాధ్యత'
ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సాధారణంగా అన్నదాన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించి అనంతరం చెత్తగా మారుతున్నాయని పేర్కొన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా స్టీల్ ప్లేట్లు, గ్లాసులను వినియోగించడం ద్వారా వ్యర్థాలను తగ్గించడంతో పాటు, అదే వస్తువులను భవిష్యత్ కార్యక్రమాల్లో తిరిగి ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక్కసారి ఉపయోగించి పడేసే వస్తువుల స్థానంలో పునర్వినియోగ సామగ్రిని ఉపయోగించడం మంచి అలవాటుగా మారాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ యంత్రాంగానికే పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాల్సిన అంశమని అన్నారు.

గణేష్ మండపంలో ఆదర్శప్రాయమైన ఆచరణ...
టీచర్స్ కాలనీ గణేశ్ మండపంలో చేపట్టిన ఈ విధానం ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలవాలని కమిషనర్ ఆకాంక్షించారు. పండుగలు, అన్నదానాలు, శుభకార్యాలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ఇలాంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తే పెద్ద మొత్తంలో వ్యర్థాలను నియంత్రించవచ్చని తెలిపారు. సేవా కార్యక్రమాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రజలకు అన్నప్రసాదం అందించడంతో పాటు పర్యావరణంపై చైతన్యం కలిగించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

అన్నప్రసాదంతో పాటు పర్యావరణ సందేశం...
గుజ్జుల కుమార్-సౌజన్య దంపతులు అన్నప్రసాద వితరణకు దాతలుగా వ్యవహరించారు. గణేష్ మండపానికి వచ్చిన భక్తులు, ప్రజలకు స్టీల్ ప్లేట్లలో అన్నప్రసాదాన్ని, స్టీల్ గ్లాసుల్లో తాగునీటిని అందించారు. అన్నప్రసాదం స్వీకరించిన అనంతరం ప్లేట్లు, గ్లాసులను ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా సేకరించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. వారు ఉపయోగించిన సామగ్రిని సేకరించి శుభ్రపరిచి, భద్రపరిచేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దీంతో కార్యక్రమం ముగిసిన తర్వాత పేపర్, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయే పరిస్థితి లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అన్నదాన ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టడం కార్యక్రమ నిర్వహణలో మరో ప్రత్యేకతగా నిలిచింది.

ఒక్క కార్యక్రమం.. రెండు సందేశాలు...
ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు భక్తులకు అన్నప్రసాదం అందించగా.. మరోవైపు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు చైతన్యం కల్పించారు. "అన్నం వృథా కాకూడదు.. పర్యావరణం కలుషితం కాకూడదు" అనే ఆలోచనకు ఆచరణ రూపం ఇచ్చారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం, కార్యక్రమాల అనంతరం వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ కార్యక్రమం స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. ప్రజలు కూడా తమ ఇళ్లలో, కార్యాలయాల్లో, శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వీలైనంత వరకు పునర్వినియోగ వస్తువులను వినియోగించేలా ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు.

సేవలోనూ సామాజిక బాధ్యత...
టీచర్స్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం సాధారణ అన్నదానానికి భిన్నంగా సాగింది. సేవా కార్యక్రమానికి పర్యావరణ పరిరక్షణను జోడించి.. ఆచరణలో చూపించిన విధానం స్థానికంగా ప్రత్యేకంగా నిలిచింది. గుజ్జుల కుమార్-సౌజన్య దంపతుల దాతృత్వంతో, భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడంతో పాటు పర్యావరణహిత జీవన విధానంపై ఆలోచించేలా చేసింది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చోట్ల నిర్వహిస్తే ప్రజల్లో పునర్వినియోగ సంస్కృతిపై మరింత అవగాహన పెరిగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

ఒంటరి మహిళా రైతుల కోసం ప్రత్యేక ఆయిల్‌పామ్ సాగు రాయితీ పథకం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
ఒంటరి మహిళా రైతుల కోసం ప్రత్యేక ఆయిల్‌పామ్ సాగు రాయితీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలో ఒంటరి మహిళా రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించి, వారి జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలు, అంతర పంటలు, నీటి బిందు సేద్య పరికరాలపై నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 16,800 రూపాయల రాయితీ అందజేయడమే కాకుండా, అదనంగా రైతు వాటాగా చెల్లించాల్సిన మొత్తాన్ని లేదా అదనపు ఖర్చును జిల్లా యంత్రాంగం ప్రత్యేక సహాయం కింద భరిస్తుందని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన లేదా ఇతర కారణాలతో ఒంటరిగా జీవిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన, 1 ఎకరం నుండి 5 ఎకరాల భూమి కలిగిన మహిళా రైతులు ఈ అదనపు ఆర్థిక సహాయం పొందడానికి అర్హులని స్పష్టం చేశారు. ఆసక్తి గల మహిళా రైతులు తమ గ్రామాలలోని ఉద్యానవన విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, ఆయిల్‌పామ్ క్షేత్ర సిబ్బందిని సంప్రదించాలని, అలాగే స్వయం సహాయక సంఘాల ద్వారా లేదా ఐడీఓసీలోని జిల్లా ఉద్యానవన అధికారి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగా కూరగాయలు వంటి వాటిని సాగు చేయడం ద్వారా తరచుగా ఆదాయం పొందవచ్చని, ఆయిల్‌పామ్ దిగుబడి ప్రారంభమయ్యే నాలుగో సంవత్సరం నుంచి ఎకరానికి సంవత్సరానికి సుమారు 1.50 లక్షల నుండి 2.00 లక్షల రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఒంటరి మహిళా రైతులు తమ భూమిని సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటల సాగు ద్వారా స్థిరమైన ఆదాయాన్ని ఆర్జించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

మరమ్మతులు, ఆధునికీకరణ చేపట్టాలి

- యాజమాన్యానికి టీబీజీకే ఎస్ వినతి

- ఉద్యోగులకు అందుబాటులో ఉండేలా చూడాలి

గోదావరిఖని, ప్రభాతవార్త: జీఎం కార్యాలయానికి సమీపంలో ఉన్న రీజినల్ అనలిటికల్ ల్యాబ్‌ను ఇతర ప్రాంతానికి తరలించే ప్రతిపాదనను నిలిపివేసి, ప్రస్తుత భవనంలోనే కొనసాగించాలని టీబీజీకేస్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ కోరారు. ల్యాబ్ భవనానికి అవసరమైన మరమ్మతులు, ఆధునికీకరణ పనులు చేపట్టి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరుతూ సోమవారం ఎస్‌వో టు జీఎం, క్వాలిటీ జీఎం (ఆర్‌జీ-1)కు వినతిపత్రాలు సమర్పించారు.జీఎం కార్యాలయానికి సమీపంలో ఉండటంతో రీజినల్ అనలిటికల్ ల్యాబ్ అందుబాటులో ఉంటుందని, దీనిని మరో ప్రాంతానికి తరలిస్తే సిబ్బందితోపాటు సంబంధిత విభాగాల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవనంలో అవసరమైన రిపేర్లు, రినోవేషన్ పనులు చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరిస్తే ప్రస్తుత ప్రాంతంలోనే ల్యాబ్‌ను సమర్థంగా నిర్వహించవచ్చని తెలిపారు. తరలింపు నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ప్రస్తుత స్థలంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు.కార్యక్రమంలో పిట్ కార్యదర్శి కొయ్యడ మల్లేశ్, ఉప్పులేటి తిరుపతి, కొండ్రు అంజన్న, రాజ్‌కుమార్, పులిపాక శంకర్, రీజినల్ అనలిటికల్ ల్యాబ్ సిబ్బంది వడ్డేపల్లి రాజేందర్, కుందే తిరుపతి, బొబ్బిలి అనిత, రుక్మిణి, సౌజన్య, ఎనగంటి శ్రీనివాస్, పోతునూరి ప్రభాకర్, కే.సందీప్, కే.విద్యాసాగర్, శ్రావణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:
నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము తలపెట్టిన పనులు విఘ్నాలు లేకుండా విజయవంతం కావాలని మహాగణపతిని ప్రార్థించామని తెలిపారు. పోలీస్ శాఖ సూచనల మేరకు మండపాల నిర్వాహకులు, యువత తగిన జాగ్రత్తలు తీసుకోవడం అభినందనీయమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్‌లో ఐదు రోజులుగా పూజలందుకున్న గణనాథుని శోభాయాత్రను ప్రారంభించామని, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, ఆటపాటలతో అధికారులు, సిబ్బంది, మహిళలు, పిల్లలు ఆనందోత్సాహాల మధ్య ఊరేగింపుగా విగ్రహాన్ని గోదావరి నదిలో నిమజ్జనం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు బీమేష్, శ్రీనివాస్, ఆరఐలు శేఖర్, రమేష్, దామోదర్, మల్లేశం, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి, సంయుక్త కార్యదర్శి ఓంకార్, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రుద్రంగి ప్రభాత వార్త

:అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 23 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.9,60,000/ విలువ గల చెక్కులను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకునే పేద వారికి సైతం తిరిగి డబ్బులు అందించి వారికి చేయూతనివ్వలనే ఉద్దేశం తో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, తర్రె లింగం, కట్కూరి దాసు, ఎర్రం అరవింద్ తదితరులు పాల్గొన్నారు

ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ



చందుర్తి : ప్రభాతవార్త

ఐసిడిఎస్. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు.చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఐసి డిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు. బాలింతలు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల యొక్క మానసిక అభివృద్ధి కొరకు వెయ్యి రోజుల ప్రణాళిక పై అవగాహన కలిగి ఉండాలన్నారు.పిల్లల యుక్త వయసులో బ్రెయిన్. శరీరము వేగంగా అభివృద్ధి చెందుతుందని ఈ వయసులో పిల్లల యొక్క అభివృద్ధిపై ఎలాంటి అటంకాలు జరగకుండా తల్లితండ్రులు. కుటుంబ సభ్యులు వారిపట్ల జాగ్రత్తగా ఉంటూ వారి యొక్క అభివృద్ధికి పునాది వేయాలని కోరారు. తల్లితండ్రులతో పోషణ మాసం యొక్క ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ భూపతి. గ్రామ సర్పంచ్ మరాటి మల్లిక్. ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కళాజ్యోతి. జీపీఓ నర్మద. అంగన్వాడి టీచర్ శోభ వార్డు సభ్యులు. పిల్లల తల్లులు పాల్గొన్నారు,

అభిమానం చాటుకున్న వికలాంగుడు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

సికింద్రాబాద్ గణేష్ ఆలయం మాజీ చైర్మన్ ఓదెల సత్యనారాయణ సతీమణి తిరుమలకి వేములవాడ రాజన్న చిత్రపటం తో పాటు స్వామి ప్రసాదాన్ని వికలాంగుడు ఓదల నరేష్ అందజేసి తన యొక్క అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా వికలాంగుడు నరేష్ మాట్లాడుతూ ఓదెల సత్యనారాయణ రానున్న రోజుల్లో మరెన్నో మంచి పదవులు పొందాలని వారి కుటుంబం ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

రేవంత్ రెడ్డి ముందు మీ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు బయటపెట్టి కేసీఆర్‌ను ప్రశ్నించాలి

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినీపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆస్తుల గురించి మాట్లాడటంపై తీవ్రంగా స్పందించారు.రేవంత్ రెడ్డి ముందుగా తాను జెడ్పీటీసీగా ఉన్న సమయంలో ఎన్నికల అఫిడవిట్‌లో చూపించిన ఆస్తులు ఎన్ని, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్ని, ఎంపీగా ఉన్నప్పుడు ఎన్ని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్ని ఆస్తులు పెరిగాయో ప్రజలకు, అసెంబ్లీకి వివరించాలని డిమాండ్ చేశారు. అలాగే తనతో పాటు తన కుటుంబ సభ్యులు, సోదరుల ఆస్తుల వివరాలను కూడా ప్రజల ముందుంచిన తర్వాతే కేసీఆర్ గారి ఆస్తుల గురించి మాట్లాడాలని అన్నారు.గతంలో కేసీఆర్ గారికి 1,000 ఎకరాల భూమి ఉందంటూ రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో ఆరోపణలు చేశారని, అయితే ఇటీవల అసెంబ్లీలో కేసీఆర్ కి 67 ఎకరాలు మాత్రమే ఉన్నాయని రేవంత్ రెడ్డే పేర్కొన్నారని కత్తెరపాక కొండయ్య గుర్తు చేశారు. దీనిని బట్టి గతంలో చేసిన ఆరోపణలు, ప్రస్తుతం అసెంబ్లీలో చెప్పిన వివరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి అనేక ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి నీటిని వినియోగించుకోవచ్చని నివేదికలో పేర్కొన్న అంశాలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం ఇతర అంశాలను తెరపైకి తీసుకువస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ఇటీవల ఫార్ములాఈ కార్ రేస్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని, ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు,



ఫామ్‌హౌస్ అంశాలను ప్రస్తావిస్తూ ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కత్తెరపాక కొండయ్య విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు ఏం మాట్లాడుతున్నారు, గతంలో ఏం చెప్పారు, ప్రస్తుతం ఏం చెబుతున్నారనే విషయాలను ప్రజలు పరిశీలిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయితీగా పారదర్శకత పాటించాలనుకుంటే ముందుగా తనతో పాటు తన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే కేసీఆర్ గారి ఆస్తులపై మాట్లాడాలని సూచించారు.ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలు, వ్యక్తిగత ఆరోపణలతో కాలం వెళ్లదీయడం మానుకోవాలని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు మరియు అన్ని వర్గాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కత్తెరపాక కొండయ్య కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ ఎంపీటీసీ ఈదుగు స్వామి, కవ్వంపెల్లి రాములు, అక్కనేపల్లి కర్ణాకర్, బత్తిని కమల్ గౌడ్, కన్నం సాగర్, సుధాకర్, దుస మధు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలోనే మట్టి వినాయకుడి నిమజ్జనం

పర్యావరణ పరిరక్షణకు నీలోజిపల్లి గ్రామస్థుడి వినూత్న సందేశం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన గూడ రమేష్‌రెడ్డి వినూత్నంగా మట్టి వినాయకుడిని ఇంటి ఆవరణలోనే నిమజ్జనం చేశారు. వినాయక నవరాత్రుల ఐదో రోజు శుక్రవారం తన ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన నీటి తొట్టిలో మట్టి వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గూడ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, రసాయన రంగుల వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అందుకే మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఇంటి వద్దనే నిమజ్జనం చేసినట్లు చెప్పారు.ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలి. కాలుష్యాన్ని దూరం చేసి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి" అని ఆయనపిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు.



వార్డు సభ్యుల మహాధర్నా జయప్రదం చేయండి

వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఈనెల 29 తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని కార్యక్రమ జయప్రదానికి ప్రతి ఒక్క వార్డు సభ్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మిగతా రాష్ట్రాలలో అవలంబించిన విధంగా గౌరవ వేతనం అమలు చేయాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ప్రత్యేక హెల్త్ కార్డులు చనిపోయిన వార్డు సభ్యులకు 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు . గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో శిలాపలకాలపై వార్డు సభ్యుల పేర్లు చేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు

పాలకుల చిత్తశుద్ధికి ఇదే పరీక్ష

సర్పంచ్ ల జే ఏ సి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెన పల్లి కరుణాకర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

మహాత్మా గాంధీని గాడ్సే కాల్చిన విధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కూడా కాల్చేవాడినంటూ హమారా ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర వివాదానికి దారితీశాయి. ఆ వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేశారు...అంబేద్కర్ పట్ల గౌరవాన్ని కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపించిన ప్రభుత్వం రీదిళి నాయకత్వంలోని ప్రభుత్వం. తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించడం.. వంటి చర్యలు అందుకు ఉదాహరణలు. అయితే, అంబేద్కర్‌పై ఇలాంటి తీవ్రమైన వ్యాఖ్యలు వచ్చినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎందుకు వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకోలేదన్న ప్రశ్న ప్రజల్లో రావడం సహజం. అంబేద్కర్‌ను గౌరవించడం అంటే మాటల్లో జైభీమ్ అనడం కాదు ఆయన రాజ్యాంగ విలువలను,



సమానత్వ భావనను కాపాడటమే. అదే పాలకుల చిత్తశుద్ధికి అసలైన కొలమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు

వేములవాడ ప్రభాతవార్త:

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా వేములవాడ పట్టణంలో శుక్రవారం ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు అందేలా ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతా ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. సొంతింటి కల నెరవేరుతుండటంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం



చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ,

రాజన్న దయతో ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి.

.వేములవాడ ప్రభాతవార్త:

రాజన్న దయతో ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ రాజు అన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, నిరుపేదలు, బాటసారులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో వేములవాడ అభివృద్ధికి సుమారు రూ.1,000 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఆది శ్రీనివాస్ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి కల్పించాలని కోరారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో భారీ కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్నదానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

మండలం తడగొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వినాయకుడికి కుంకుమ పూజ చేసి, గణపతి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

డీఎస్పీ శ్రీనివాసులు.

ప్రభాతవార్త కోనరావుపేట

వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు అన్నారు శుక్రవారం కొనరో పేట మండల కేంద్రంలో మాసిన్ చెరువును పరిశీలించారు నిమజ్జనం జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు పోలీస్ సిబ్బందికి ఆయన సూచించారు విద్యుత్ అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు పోలీసులు



సేవలు అందించాలని, పారిశుధ్య పనులు చేయించాలని, క్రేన్లు , ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని,. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్ ఎస్సై రామ్మోహన్ గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్. ప్రతాప్ పంచాయతీ కార్యదర్శి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరాలి.

వెయ్యి ఎకరాల్లో సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి.

కలెక్టర్ చిత్రా మిశ్రా

.కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆయిల్‌ఫామ్ సాగును విస్తరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కరీంనగర్ జిల్లాలో ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ, పంట సాగు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి వారిని ముందుకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు పురోగతిపై కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం రాత్రి తన ఛాంబర్‌లో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చింతల రోహిత్, జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్‌తో సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా సాగు విస్తీర్ణం, రైతులను ప్రోత్సహిస్తున్న విధానం, లక్ష్యం సాధనకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏఈవోలకు మండలాల వారీగా లక్ష్యాలుఆయిల్‌ఫామ్ సాగు విస్తరణలో భాగంగా ప్రతి ఏఈవోకు 25 ఎకరాల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించి, రైతులను ప్రోత్సహించేలా చర్యలు



చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో ఆయిల్‌ఫామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ రెండు మండలాల్లో ఒక్కొక్క మండలంలో 50 ఎకరాల చొప్పున ఆయిల్‌ఫామ్ సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. చిగురుమామిడి మండలంలో సుమారు 25 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ నర్సరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. నర్సరీ ఏర్పాటుతో రైతులకు అవసరమైన మొక్కల లభ్యతకు మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఆయిల్‌ఫామ్ ఈ పంట వైపు రైతులను మళ్లించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సంయుక్తంగా గ్రామాల్లో పర్యటించి రైతులకు సాగు విధానం, ప్రయోజనాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

స్వచ్ఛత హీ సేవలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు ఆధ్వర్యంలో రత్నాపూర్ – సంజీవ నగర్ రోడ్డు ను ఫ్రంట్ బ్లడ్ ట్రాక్టర్ తో చద ను చేయించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులతో

ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో వ్యర్థ పదార్థాలు వేసే డబ్బాలను పంపిణీ చేశారు. రైతు వేదిక ప్రాంతంలో రోడ్డు ను చదును చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, జి.పి.ఓ పేర్క వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కండే సాహితీ పోశం, కలవేన రవి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం వద్ద అన్నదానం...



మానకొండూర్, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన జంగం దీపిక అజయ్ కుమారుడు హిమన్స్ రావు జన్మదిన జన్మదిన వేడుకల సందర్భంగా గణనాథుని మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బోయిని కొమరయ్య, పంచాయతీ కార్యదర్శి చవన్ లాల్, రాపాక జగన్, వార్డు సభ్యులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

పేకాటరాయలు అరెస్ట్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వేగురుపల్లి గ్రామ సరిహద్దులో శుక్రవారం పేకాట స్థావరాలపై స్థానిక పోలీసులు దాడులు చేపట్టి రూ. 17500 నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, అయిగిరిపై కేసు నమోదు చేసినట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు. పేకాట ఆడుతుండగా పట్టుబడిన ముద్దసాని శ్రీధర్ రెడ్డి,(వేగురుపల్లి),బూరుగు రవీందర్(మానకొండూర్), ఎట్ట వేణి తిరుపతి(సుల్తానాబాద్), చర్లపల్లి గోపాల్, ఎట్ట వేణి శ్రీనివాస్(వేగురుపల్లి) ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

సామాజిక సేవ, భద్రతే ధ్యేయం: వీణవంక, కేశవపట్నం లలో కరీంనగర్ సీపీ విస్తృత పర్యట



కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడం, గణేష్ ఉత్సవాల భద్రతే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, గురువారం వీణవంక, కేశవపట్నం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. లక్ష్యం వెనుక ‘పర్సన్’ ముఖ్యం – విద్యార్థులకు మార్గదర్శనం: కేశవపట్నం మండలం మెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన‘పోలీసులు మీకోసం” కార్యక్రమంలో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ, 25 ఏళ్ల వయసులోనే ఐపీఎస్ సాధించిన తన ప్రయాణాన్ని పంచుకున్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ‘గోల్ కార్డు రూపకల్పన చేసి, ఫోటో ఫ్రేమ్‌లను అందజేశారు. మత్తు పదార్థాలకు (డ్రగ్స్) దూరంగా ఉంటూ చదువు, క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరా వ్యవస్థను ప్రారంభించడంతో పాటు, విద్యార్థులకు క్రీడా సామాగ్రి, పంచాయతీ కార్మికులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. సామాజిక కార్యక్రమాలు చిల్డ్రన్ పార్క్ ప్రారంభం: వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. స్థానికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వీణవంక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్‌ను ఆవిష్కరించారు. గణేష్ మండపాల భద్రతా పరిశీలన: ఉత్సవాల నేపథ్యంలో కోర్కల్, కేశవపట్నం పరిధిలోని పలు గణేష్ మండపాలను సీపీ స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లు, పాయింట్ బుక్‌లను తనిఖీ చేశారు. మండపాల వద్ద విద్యుత్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణపై పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, కేశవపట్నం ఎస్సై శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం అవగాహన కార్యక్రమం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ తాటిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలు,స్థానిక ఎంపీపీఎస్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లావణ్య,జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ లావణ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు సమతుల్య, సంపూర్ణ పోషకాహారంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పిల్లల శారీరక ఎదుగుదల,రోగనిరోధక శక్తి పెంపొందించే ఆహార పదార్థాలను అందించడం పెద్దల బాధ్యత అని గుర్తుచేశారు.దైనందిన ఆహారంలో చక్కెర,ఉప్పు,నూనె,మసాలా దినుసుల వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్,ఉపాధ్యాయులు గంగారం,శేఖర్,నరిత,నవిత,నునీత,దేవి,శ్రీకాంత్,ఎంపీ పీ ఎన్ ఉపాధ్యాయురాళ్లు సుచరిత,వనిత,కామేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ,శిరీష,భాగ్య, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

108 నైవేద్యాలతో గణనాథునికి ఘనంగా పూజలు,

అల్ఫోర్స్ పాఠశాలల్లో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

ముఖ్య అతిథిగా ఆల్ ఫోన్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి నరేందర్ రెడ్డి



జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ మరియు శివవీధి శాఖల ఆల్ఫోర్స్ పాఠశాలల్లో వినాయక చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గణనాథునికి 108 రకాల విశిష్ట నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక విలువల పట్ల అవగాహన పెంపొందించడానికే ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విద్యార్థులంతా విద్యాబుద్ధుల్లో రాణించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తిగీతాలు, మంత్రోచ్చారణలతో పాఠశాల ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలోని 44వ వార్డు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని, ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పురానిపేట్ కాలనీ వాసులు తొమ్మిది రోజుల పాటు నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆమె నిర్వాహకులను అభినందించారు. భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుతూ భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, జగిత్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త ప్రతాప్,ఉత్సవ కమిటీ సభ్యులు ఓరిగంటి నగేష్, మహేష్, సంతోష్,బట్టు అనూప్ , వినోద్, శేఖర్, అశోక్,ఆలయ నిర్వాహకులు, పురానిపేట్ కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల అభివృద్ధే అంతిమ లక్ష్యం : ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని ధరూర్ క్యాంప్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు.ధరూర్ క్యాంప్ రామాలయం నుండి మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల వరకు నిర్మిస్తున్న నూతన రహదారి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం కొత్త బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న నూతన వాటర్ ట్యాంక్,పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే తనిఖీ చేశారు.ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.మెడికల్ కాలేజీ,ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని,పట్టణంలో మెరుగైన రహదారులు,తాగునీటి వసతిని కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,జగిత్యాల పట్టణంలో పనులు నాణ్యతతో జరుగుతున్నాయని,ఇటీవల కురిసిన వర్షాల వల్ల బీటీ రోడ్లు కొంత దెబ్బతిన్నాయని,వాటిని కూడా త్వరలోనే నాణ్యతతో పునరుద్ధరిస్తామని చెప్పారు.అయితే, ప్రజలు వరుసగా మూడు సార్లు తిరస్కరించినప్పటికీ కొందరు కావాలని అధికారులకు,అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడం బాధాకరమని పేర్కొన్నారు.పట్టణ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధిస్తామని, కుల మత రాజకీయాలకు అతీతంగా జగిత్యాల పురోగతే అంతిమ లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.మున్సిపల్ పరిధిలోని దుకాణ సముదాయాల అద్దెలపై ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా కమిషనర్ సమీక్ష నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. నిబంధనల ప్రకారం అద్దె చెల్లించని వారికి నోటీసులు అందజేసి,దుకాణాలను సీజ్ చేసే చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్,ఆర్‌బి డిఇ సత్యనారాయణ,మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,టిపిసిసి కార్యదర్శి బండ శంకర్,కోఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుమల రాజ్ కుమార్,కౌన్సిలర్లు ప్రశాంత్ రావు,జుంబర్తి రాజ్ కుమార్,కోరుకంటి రాము,తిరుమలయ్య,చీటి లక్ష్మీనారాయణలతో పాటు నాయకులు సుధాకర్ రావు,ప్రభాకర్,చందా పృథ్వీ, అరుముల్ల పవన్,కప్పల శ్రీకాంత్,రమేష్, స్వామి,ఈశ్వర్ ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సారంగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను, విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఆహార నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని భోజన వసతి, విద్యాబోధన, చదువులో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహమ్మద్ సలీం, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ దిశగా మరో ముందడుగు

స్వచ్ఛతా సేవా 2026 ప్రారంభం!

జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త: గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన "స్వచ్ఛతా హి సేవా 2026" సన్నాహక ప్రణాళికలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పక్షోత్సవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యర్థాల నిర్వహణ,ప్రజల్లో చైతన్యం తెచ్చే లక్ష్యంతో ఈ రోజువారీ కార్యాచరణను రూపొందించారు.ఈ ప్రచారంలో మొదటి రెండు రోజులు పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు,వ్యర్థాల వర్గీకరణ రీడ్యూస్‌రీయూజ్‌రీసైకిల్ విధానంపై చైతన్య పరిచేందుకు ర్యాలీలు,పోటీలు నిర్వహిస్తున్నారు.దీనిని కొనసాగిస్తూ సెప్టెంబర్ 19, 20 తేదీల్లో చెత్తకు నిలయమైన ప్రాంతాలను గుర్తించి శుభ్రపరచడంతో పాటు సుందరీకరించనున్నారు.ఆ తదనంతరం మార్కెట్లు,పాఠశాలలు,ఆసుపత్రులు,ప్రభుత్వ కార్యాలయాలు,పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్లాస్టిక్ రహిత ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు. ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగు రకాల వ్యర్థాల విభజన,హోమ్ కంపోస్టింగ్,గుడ్డ సంచుల వాడకంపై అవగాహన కల్పించనున్నారు. వినాయక నిమజ్జనోత్సవాల అనంతరం నిమజ్జన ప్రాంతాలను శుభ్రం చేయడం,పూల వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువును తయారీ చేసేలా ప్రణాళిక వేశారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాల వద్ద పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహిస్తారు. వ్యర్థాల నుంచి సంపద కళారూపాల తయారీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రక్రియలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికుల శ్రేయస్సు కోసం ఉచిత వైద్య శిబిరాలు,ఆరోగ్య పరీక్షలు,సంక్షేమ కార్యక్రమాలను సైతం తలపెట్టారు. అక్టోబర్ 1న "ఎక్ దిన్ ఎక్ గంట ఎక్ సాథ్" నినాదంతో సామూహిక శ్రమదానం నిర్వహించి, అక్టోబర్ 2న ఖిస్వచ్ఛతా దివస్‌ఖి సందర్భముగా ప్రత్యేక గ్రామసభలు, ప్రతిజ్ఞలు ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి ఈ వేడుకలను ముగించనున్నారు.

పశువుల డిజిటల్ డేటా నమోదు 10 రోజుల్లో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త: జగిత్యాల జిల్లాలో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ కింద పశువుల డేటా క్యాప్చర్,ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేసి,మిగిలిన 22 శాతం ప్రక్రియను రాబోయే 10 రోజుల్లోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎన్ డిఎల్ఎం అమలు,పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో ఇప్పటివరకు 78 శాతం పశువుల నమోదు పూర్తయిందని,మిగిలిన పనిని గ్రామాల వారీగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి పశువుకు 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో కూడిన బార్‌కోడ్ చెవి ట్యాగ్‌ను ఏర్పాటు చేసి ఖిపశు ఆధార్‌ఖి కల్పించాలన్నారు.పశువు జాతి,వయస్సు,పాల ఉత్పత్తి,యాజమాన్య వివరాలతో పాటు రైతు ఆధార్,మొబైల్ నంబర్లను ఖిపశుధన్ యాప్‌ఖి లేదా ఖిభారత్ పశుధన్ పోర్టల్‌ఖిలో కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.పశువులకు అందించే వ్యాక్సినేషన్,వైద్య చికిత్సలు,సంతానోత్పత్తి, క్రయవిక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు.గొర్రెలు, మేకల మంద నిర్వహణతో పాటు కుక్కల నివారణకు చేపట్టే యానిమల్ బర్త్ కంట్రోల్ సమాచారాన్ని కూడా ప్లాట్‌ఫాంలో చేర్చాలన్నారు.మండల,గ్రామ స్థాయి కమిటీలు సమన్వయంతో పనిచేసి ఏ ఒక్క పశువు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చూడాలని స్పష్టం చేశారు.డిజిటల్ డేటా ద్వారా పశుసంవర్ధక శాఖ సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని,వ్యాధుల నియంత్రణకు మెరుగైన ప్రణాళికలు రూపొందించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.ప్రకాశ్,జడ్పీ సీఈవో గౌతం రెడ్డి,డిపిఓ మదన్మోహన్,డిఏఓ భాస్కర్,మున్సిపల్ కమిషనర్లు,పశువైద్య అధికారులు పాల్గొన్నారు.